www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
17 ఆగస్టు 2026
సంపుటి:4 సంచిక: 222

# విశాల భారతి
తెలుగు దినపత్రిక

## నాకూ షర్మిలకు పోలికేంటి?
### నేను జగన్ లెక్క సక్సెస్ అవుతా

- కవిత, షర్మిల పోలికలను తోసిపుచ్చిన కవిత
- రాజకీయ నేపథ్యాల మధ్య స్పష్టమైన తేడా
- ఉద్యమం నుంచి వచ్చిన చరిత్ర తన సొంతం
- కేసీఆర్, జగన్ విజయాల స్ఫూర్తితో ప్రయాణం
- కొత్త పార్టీ ఏర్పాటుపై స్పష్టమైన ధీమా
- వైఫల్యాల ఉదాహరణలను పక్కన పెట్టాలని పిలుపు

02



## కార్పొరేట్‌కు ధీటుగా టిమ్స్!

- సీఎం రేవంత్‌రెడ్డి నేడు లాంఛనంగా ప్రారంభించనున్నారు
- 1,082 పడకలు, 300 ఐసీయూ బెడ్స్, 31 ఆపరేషన్ థియేటర్లు
- 1–2 నిమిషాల్లో ల్యాబ్‌లకు నమూనాలు చేరవేసే ఏఐ టెక్నాలజీ
- గుండె, క్యాన్సర్, కిడ్నీ, న్యూరో, ట్రామా, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సేవలు
- 3.0T ఎంఆర్ఐ, సిటీ స్కానర్ సహా 44 ప్రత్యేక ల్యాబ్‌లు
- 75 శాతం నీటి పొదుపుతో పర్యావరణహిత గ్రీన్ నిర్మాణం
- రోగుల బంధువుల కోసం 5 అంతస్తుల ధర్మశాల వసతి




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ నగర నడిబొడ్డున పేదలకు సైతం హైటెక్ కార్పొరేట్ వైద్యాన్ని అందించే దృఢ సంకల్పంతో సరికొత్త సూపర్ స్పెషాలిటీ దవాఖాన టిమ్స్ సనత్‌నగర్ ప్రజలకు అందుబాటులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మహా సౌధాన్ని సీఎం రేవంత్‌రెడ్డి నేడు లాంఛనంగా ప్రారంభిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల చరిత్రలో దశలవారీ అభివృద్ధి కాకుండా ఒకే మాస్టర్ ప్లాన్‌తో సింగిల్ ఫేజ్‌లో ఇంతటి భారీ ఆసుపత్రి రావడం అరుదైన రికార్డు. మొత్తం 22.6 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, 11.70 లక్షల చదరపు అడుగుల నిర్మిత స్థలంలో ఈ సమగ్ర ప్రాంగణం ఏర్పాటైంది. ఇందులో ఏకంగా 1,082 పడకలు కొలువుదీరగా, అత్యవసర ప్రాణ రక్షణ కోసం ప్రత్యేకంగా 300 ఐసీయూ బెడ్స్ కేటాయించారు. మొత్తం పడకలలో దాదాపు 30 శాతం క్రిటికల్ కేర్ విభాగానికే

మిగతా 2లో..



# అఘోరా రావు ఎడుస్నావ్!

## సీతక్కను సొంత సోదరిలా భావిస్తానన్న సీఎం

- ఆస్తి కోసం చెల్లెల్ని గెంటేశారని కేటీఆర్‌పై వ్యాఖ్యలు
- కరువు రావాలని హరీశ్ పూజలు చేస్తున్నారని విమర్శలు
- ములుగు నూతన కలెక్టరేట్ ప్రారంభించిన సీఎం
- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిధుల భరోసా
- పరకాల సభలో ప్రభుత్వ విజయాల వెల్లడి

ములుగు గడ్డపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యర్థులపై విరుచుకుపడ్డారు. కేసీఆర్ కుటుంబం లక్ష్యంగా సాగిన ఆయన ప్రసంగం తీవ్ర సంచలనం రేపింది. రక్తసంబంధం లేకపోయినా మంత్రి సీతక్కను సొంత చెల్లెలి కంటే ఎక్కువగా ఆదరిస్తానని ఎమోషనల్‌గా చెప్పారు. కుటుంబ ఆస్తి పంపకం చేయాల్సి వస్తుందనే భయంతో కన్న చెల్లెలిని ఇంటి నుంచి బయటకు పంపిన చరిత్ర కేటీఆర్‌దని ఆరోపించారు. కుమారుడు చేసే అడ్డగోలు పనులను సరిదిద్దాల్సిన కేసీఆర్ ఫామ్‌హౌస్ దాటి బయటకు రావడం లేదని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా నిత్యం అసత్యాలు ప్రచారం చేస్తున్న విపక్షాలకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. పేద ప్రజల ఉన్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ పాలనను ఎవరూ ఆపలేరని ఆయన పేర్కొన్నారు. తమ పాలనలో ప్రతి వర్గానికి సమాన న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. కుట్రలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారం కోల్పోయిన అసహనంతో రాష్ట్రంలో కరవు రావాలని ఆయన కోరుకుంటున్నారని ఫైర్ అయ్యారు. ఇందుకోసం పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలకు వెళ్లి రహస్యంగా పూజలు చేయిస్తున్నారని అన్నారు.



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఈ క్రమంలోనే ఆయనను అఘోరా రావుగా సంబోధిస్తూ ఎద్దేవా చేశారు. అధికారం పోయినంత మాత్రాన సామాన్య ప్రజలు బాధపడాలని చూడడం దారుణమైన రాజకీయమని దుయ్యబట్టారు. ఇలాంటి సంకుచిత భావాలు ఉన్న నాయకులు ఆడబిడ్డలకు ఎలా రక్షణగా నిలుస్తారని ప్రశ్నించారు. స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూసే వారి ఆలోచనలు ఎప్పటికీ ఫలించవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలు ప్రతి పరిణామాన్ని గమనిస్తున్నారని, విపక్షాల కుతంత్రాలకు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని తేల్చిచెప్పారు. ప్రజల ఆశీస్సులతోనే ప్రభుత్వం పనిచేస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షానే నిలబడతామని ధీమాగా చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రలను తిప్పికొడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులను విస్తృతంగా చేపడుతున్నామని సీఎం వివరించారు. గత ప్రభుత్వ విచ్చలవిడి వ్యయం వల్ల ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమానికి పాలనలో అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తోంది. ప్రత్యర్థులు చేసే అసత్య ఆరోపణలకు తాము సాధించే అభివృద్ధి ఫలితాలతోనే సమాధానం చెబుతామని అన్నారు. అట్టడుగు వర్గాల జీవన ప్రమాణాలను

మిగతా 2లో..



## జాతీయ జనగణనలో బీసీలు ఏరి?

- జనగణనలో ఓబీసీల విస్మరణపై పొన్నం ఫైర్
- 12 ఏళ్లలో బీసీలకేం చేశారో మోదీ చెప్పాలని డిమాండ్
- 40 ప్రశ్నల ఫారమ్‌లో ఓబీసీ కాలమ్ లేకపోవడంపై ఆగ్రహం
- 50% సీలింగ్ తొలగాలంటే కులగణన తప్పనిసరి
- బీజేపీకి బీసీల ఓట్లే తప్ప హక్కులు పట్టవా అని ప్రశ్న
- చండీగఢ్‌లో ఖర్గే సభ ప్రాంగణం శుద్ధిపై ఖండన

02



## టీజీ చాలా సేఫ్

- ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ విభాగాల విలీనంతో 'టీజీ సేఫ్' ఏర్పాటు
- 'టీజీ సేఫ్' కమిషనర్‌గా ఐపీఎస్ అవినాశ్ మహంతి నియామకం
- కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల కట్టడికే కీలక నిర్ణయం
- కొత్త యంత్రాంగం కింద పనిచేయనున్న 6 విభాగాలు
- అధికారుల చట్టబద్ధమైన అధికారాలు యథాతథం
- వ్యవస్థ ఆధునీకరణకు కమిటీ ద్వారా సమగ్ర అధ్యయనం



03



## సోనియా గాంధీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

- వందేమాతరం వివాదంపై అమిత్ షా ఆగ్రహం
- కాంగ్రెస్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- సోనియా గాంధీ తీరుపై తీవ్ర విమర్శలు
- ఆరోపణలను కొట్టిపారేసిన కాంగ్రెస్ పార్టీ
- ఖర్గే ఆరోగ్యం వల్లేనని వివరణ
- ఆరెస్సెస్‌పై కాంగ్రెస్ ప్రతివిమర్శలు

03

# పదేళ్లలో ఏం చేశారు?

- విద్యావ్యవస్థపై బీఆర్ఎస్‌ను ప్రశ్నించిన బండి సంజయ్
- పేపర్ లీకేజీలపై కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్
- శ్రీలంకను పొగిడే మనస్తత్వం రావణుడిదని ఎద్దేవా
- వందేమాతరం వ్యతిరేకులు ప్రశ్నించడం విడ్డూరమన్న వ్యాఖ్య
- చివరి శ్వాస వరకు జెండాలు ధరిస్తానని భావోద్వేగం
- ఉద్యమకారులకు న్యాయం జరగలేదని గత సర్కార్‌పై విమర్శ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో విద్యావ్యవస్థ తీరుపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై సూటి ప్రశ్నలు సంధించారు. గత పదేళ్ల పాలనలో నాణ్యమైన ప్రభుత్వ పాఠశాలలు, ఉన్నత విద్యా కళాశాలలను ఎందుకు సమకూర్చలేదని ఆయన ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ ఫలితాల గందరగోళంలో అనేకమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలకు బాధ్యత ఎవరిదని నిలదీశారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్

మిగతా 3లో..

## పేదింటి ఆడబిడ్డల గొంతు కోస్తున్న కాంగ్రెస్

- కల్యాణలక్ష్మి రద్దు కుట్రపై నిరసన
- కేటీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
- తులం బంగారం హామీ విస్మరణపై ఆగ్రహం
- కోర్టులో కౌంటర్ దాఖలులో ప్రభుత్వ విఫలం
- పెండింగ్ దరఖాస్తుల వెంటనే విడుదల డిమాండ్
- కాంగ్రెస్ విధానాలపై విస్తృత ఉద్యమ కార్యాచరణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల వివాహాల కోసం ఉద్దేశించిన కల్యాణలక్ష్మి అలాగే షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ ప్రజా సంక్షేమ పథకాలను నిలిపివేయాలని అధికార వర్గాలు చూస్తున్నాయని ఆయన బహిరంగంగా విమర్శించారు. ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో కూడా భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. పార్టీకి చెందిన ముఖ్యనేతలు అలాగే ప్రజాప్రతినిధులతో నిర్వహించిన అత్యవసర

మిగతా 2లో..



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు

- ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో యథావిధిగా దరఖాస్తుల స్వీకరణ
- ప్రజలు మండల ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ ప్రతిమా సింగ్



**విశాలభారతి, మెదక్ :** మెదక్ సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్లో ఆగస్టు 17న మధ్యాహ్నం 12:30 గంటలకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, ఇతర విధుల్లో జిల్లా అధికారులు నిమగ్నమై ఉండటంతో కలెక్టరేట్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అయితే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.

## మద్దికుంటలో వాటర్ పైప్ లీకేజ్

- డ్రైనేజ్ నీరు రోడ్డుపై

**విశాలభారతి, కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామంలో సమస్యలు తాండవం చేస్తున్నాయి. గ్రామంలోని పదో వార్డ్ ఎస్సీ కాలనీలో వాటర్ పైప్ లీకేజ్ కావడంతో అక్కడే ఉన్న డ్రైనేజీ నీరు కూడా కలవడంతో కాలనీ మొత్తం కంపు కొడుతుంది. సమస్యను పలుమార్లు అధికారులకు వివరించిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామస్తులు తెలిపారు. మురికి నీరు వల్ల దోమలతో విషపూరిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు





# అఘోరా రావు ఎడున్నావ్!

**మొదటిపేజీ తరువాయి**

మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజా సంక్షేమ ప్రయాణంలో వెనక్కి తగ్గే సమస్యే లేదని సీఎం స్పష్టం చేశారు. ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటామని తేల్చిచెప్పారు. ములుగు జిల్లా పాలనా ముఖచిత్రాన్ని మార్చే కీలక ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రంలో ఆధునిక వసతులతో కొత్తగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలకు పాలన మరింత వేగంగా చేరువ కావాలనే లక్ష్యంతోనే ఈ భవనాన్ని త్వరితగతిన అందుబాటులోకి తెచ్చారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పైలాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర పురోగతికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతులు మెరుగుపడితేనే పల్లెల రూపరేఖలు మారతాయని అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్యా సౌకర్యాల విస్తరణకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సీఎం స్పష్టమైన హామీ ఇచ్చారు. ములుగు పర్యటన ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి కాన్వాయ్ పరకాల వైపు బయలుదేరింది. అక్కడ నియోజకవర్గ పరిధిలోని పలు కీలక అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ జనసందోహం నడుమ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలితాలను వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణను వేదికపై పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రత్యర్థుల అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. సభకు వేలాదిగా తరలివచ్చిన జనం నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పాలన అందిస్తామని చెప్పారు.

# నాకూ షర్మిలకు పోలికేంటి?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో నాయకుల మధ్య పోలికలు తీయడం, విశ్లేషణలు చేయడం ఎల్లప్పుడూ సర్వసాధారణమైన విషయంగా మారుతూ వస్తోంది. ప్రభుత్వాల పనితీరు మొదలుకొని ప్రతి అంశంపై ఇరు ప్రాంతాల మధ్య బేరీజు వేయడం మీడియాలో చాలా కాలంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే కల్వకుంట్ల కవిత కొత్తగా తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించిన తర్వాత సరికొత్త చర్చ తెరపైకి వచ్చింది. ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వైఎస్ షర్మిలతో ఆమెను పోలుస్తూ సోషల్ మీడియా వేదికగా అనేక కథనాలు వెలువడ్డాయి. ఇద్దరు నేతలు కూడా ప్రముఖ రాజకీయ కుటుంబాల నుంచి రావడంతో పాటు సొంత వేదికలను ఏర్పాటు చేసుకోవడం ఈ ఊహాగానాలకు ప్రధాన కారణమైంది. అయితే ఈ తరహా తులనాత్మక విశ్లేషణలన్నింటికీ కవిత ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూ ద్వారా పూర్తిగా ఫుల్ స్టాప్ పెట్టేశారు. తన రాజకీయ ప్రస్థానం వేరని ఆమె తేల్చిచెప్పారు. తనకు, వైఎస్ షర్మిలకు అసలు ఎటువంటి పోలిక లేదని కవిత స్పష్టం చేశారు. ఇద్దరి రాజకీయ నేపథ్యాలు పూర్తిగా భిన్నమైన మార్గాలలో సాగాయని ఆమె విశ్లేషించారు. షర్మిల ప్రయాణం వేరుగా ఉంటుందని, తాను మాత్రం ప్రత్యక్ష ఉద్యమాల పునాదుల నుంచి వచ్చానని గుర్తుచేశారు. కేసీఆర్ తెలంగాణ గడ్డపై పార్టీ పెట్టి సుదీర్ఘ పోరాటాల ద్వారా ఎలా విజయవంతమయ్యారో అందరికీ తెలుసని పేర్కొన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ తాను కూడా రాష్ట్రంలో సరికొత్త చరిత్రను తిరగరాస్తానని పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఎవరితో పోల్చినా క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. కేవలం కుటుంబ పోలికలను మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని మాట్లాడటం సరికాదని ఆమె పరోక్షంగా తేల్చిచెప్పారు. తన అడుగులు ఎప్పుడూ ప్రజల సంక్షేమం, ఉద్యమ స్ఫూర్తి ఆధారంగానే ముందుకు పడుతున్నాయని ఆమె ధీమాగా వెల్లడించారు. రాజకీయ ప్రయాణంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే విధానం ఎవరికి వారికే ఉంటుందని కవిత పేర్కొన్నారు. ఎవరైనా సరే వైఫల్యాలను ఉదాహరణలుగా తీసుకుని ముందుకు వెళితే నిరుత్సాహం మాత్రమే మిగులుతుందని స్పష్టం చేశారు. అందుకే తాను ఎప్పుడూ విజయవంతమైన నాయకుల బాటలోనే నడవడానికి ప్రాధాన్యత ఇస్తానని వివరించారు. తన తండ్రి కేసీఆర్, అలాగే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంటి ప్రముఖులు సాధించిన విజయాలను మాత్రమే స్ఫూర్తిగా స్వీకరిస్తానని తెలిపారు. రాజకీయ రంగంలో గెలుపు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేస్తే తప్పేముందని ఆమె ప్రశ్నించారు. సానుకూల దృక్పథంతో పనిచేసే నాయకులే చరిత్రలో నిలిచిపోతారని ఆమె బలంగా నమ్ముతున్నారు. విజయాల సాధనే లక్ష్యంగా తన కొత్త రాజకీయ ప్రయాణం సాగుతుందని ఆమె మరోసారి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ తన తండ్రి హయాంలోనే ఎంపీగా రాజకీయ ప్రవేశం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కవిత ప్రత్యేకంగా గుర్తుచేశారు. తాను కూడా అదే రీతిలో గతంలో ఎంపీగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవాన్ని కలిగి ఉన్నానని వివరించారు. ఇలాంటి అనేక సారూప్యతలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితులు వేర్వేరుగా ఉంటాయని పేర్కొన్నారు. ఎవరి వ్యూహాలు వారికుంటాయని, ప్రజాక్షేత్రంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. కేవలం కొద్దిపాటి పోలికల ఆధారంగా ఇద్దరు నాయకులను ఒకే గాటన కట్టడం సరికాదని విశ్లేషకులకు హితవు పలికారు. ప్రతి రాజకీయ నాయకుడి గమ్యస్థానం వారి కష్టాన్ని బట్టే మారుతుందని చెప్పారు. తన లక్ష్యాలు పూర్తిగా వేరని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలే తనకు శిరోధార్యమని పునరుద్ఘాటించారు. కొత్త పార్టీ ఏర్పాటు వెనుక కేవలం ప్రాంతీయ ఆకాంక్షలు మాత్రమే ప్రధాన కారణమని కవిత తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నడుచుకోవడమే తన కర్తవ్యమని ఆమె అనేక సందర్భాలలో చెప్పారు. ఎవరితోనూ తనను పోల్చవద్దని ఆమె కోరడం ద్వారా అన్ని రకాల వదంతులకు తెరదించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే తన తక్షణ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతోనే ముందడుగు వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలైన షర్మిలతో తనను ముడిపెట్టి మాట్లాడటం కేవలం ఊహాగానాలేనని తేలిపోయింది. కవిత ఇచ్చిన ఈ స్పష్టతతో ఇప్పటివరకు జరుగుతున్న చర్చలకు పూర్తిగా స్వస్తి పలికినట్లయింది. భవిష్యత్ రాజకీయ కార్యాచరణపైనే ఆమె పూర్తిగా దృష్టి సారించారు. మొత్తానికి కవిత చేసిన ఈ తాజా వ్యాఖ్యలు తెలుగు రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇతర నాయకులతో తనను బేరీజు వేయడాన్ని ఆమె సున్నితంగా తిరస్కరించడం విశేషం. కేసీఆర్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని ముందుకు సాగుతున్న ఆమె సొంత గడ్డపై తనదైన ముద్ర వేయాలని భావిస్తున్నారు. విమర్శలను తిప్పికొడుతూ విజయాల బాటలో పయనిస్తానని చెప్పడం ద్వారా తన పట్టును నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఆమె పార్టీ ఎలాంటి ప్రభావం చూపుతుందనేది కాలమే నిర్ణయించాలి. ఏది ఏమైనప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక రాజకీయ శైలి ఉందని కవిత ఈ ఇంటర్వ్యూ ద్వారా స్పష్టం చేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మలుపులకు కారణమవుతాయో వేచి చూడాలి.

# జాతీయ జనగణనలో బీసీలు ఏరి?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



హైదరాబాద్ గాంధీ భవన్ వేదికగా నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్రంలోని బీజేపీ సర్కారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే జాతీయ జనగణన ప్రక్రియలో ఇతర వెనుకబడిన వర్గాలైన ఓబీసీలను కేంద్ర ప్రభుత్వం కావాలనే పక్కన పెడుతోందని ఆయన గట్టిగా విమర్శించారు. దేశంలో అత్యధిక శాతం ఉన్న బలహీన వర్గాల ప్రజలను జనగణన ద్వారా అధికారికంగా గుర్తించకపోవడం తీరని అన్యాయమని ఆయన స్పష్టం చేశారు. స్వయంగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిగా చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోదీ గత 12 ఏళ్ల పాలనలో ఈ వర్గాల సంక్షేమానికి చేసిన మేలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. పేద వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా కేంద్రం సరైన కార్యాచరణ చేపట్టకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ వైఖరి సామాజిక న్యాయానికి పెద్ద అవరోధంగా మారిందని ఆయన ధ్వజమెత్తారు. వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధికి దోహదపడే పథకాలను ప్రకటించకుండా నిర్లక్ష్యం చేయడం సమాజానికి తీరని నష్టాన్ని కలిగిస్తుందని ఆవేదన చెందారు. కేంద్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ నెలలో చేపట్టిన ప్రారంభ సర్వే కసరత్తులో భాగంగా మొత్తం 32 ప్రశ్నలతో ఒక దరఖాస్తును సిద్ధం చేసి తీసుకొచ్చింది. ఈ సర్వే ఫారమ్‌లోని 13వ కాలమ్‌లో ఎస్సీ, ఎస్టీ వివరాల నమోదుకు అవకాశం కల్పించిన అధికారులు ఓబీసీల వివరాల నమోదు అంశాన్ని పూర్తిగా గాలికొదిలేశారు. ఈ అన్యాయాన్ని నిరసిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో రెండో విడత సమగ్ర సర్వేలో కచ్చితంగా బీసీల గణాంకాలు సేకరిస్తామని కేంద్ర పెద్దలు హామీ ఇచ్చారు. తీరా ఆగస్టు 15న కేంద్రం విడుదల చేసిన తాజా 40 ప్రశ్నల సర్వే జాబితాలో సైతం కేవలం ఎస్సీ, ఎస్టీ అంశాలనే ఉంచి ఓబీసీ కాలమ్‌ను చేర్చకపోవడం శోచనీయం. ఈ చర్య కేంద్ర ప్రభుత్వ కపట వైఖరిని తెలియజేస్తోందని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బీసీ సెల్, కాంగ్రెస్ పార్టీ తరపున ఈ వివక్షను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన స్పష్టంచేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు విధించిన 50% రిజర్వేషన్ల పరిమితిని అధిగమించాలంటే అధికారిక సామాజిక గణాంకాలు ఎంతో అవసరమని మంత్రి గుర్తుచేశారు. శాస్త్రీయ కులగణన జరిగితేనే కోర్టులకు ప్రామాణిక సమాచారం అందించడం సాధ్యమవుతుందని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన "జిత్నీ ఆబాదీ.. ఉత్నా హక్" నినాదం వాస్తవ రూపం దాల్చాలంటే దేశవ్యాప్తంగా కులగణన తప్పనిసరిగా జరిగి తీరాలని తేల్చిచెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీజేపీ కీలక నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావు ఎన్నికల సమయంలో ఓట్ల వేట కోసం మాత్రమే బీసీలను వాడుకుంటున్నారని ఆరోపించారు. బలహీన వర్గాల రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం వీరు కేంద్రం వద్ద నోరు మెదపడం లేదని ఎద్దేవా చేశారు. జనాభా నిష్పత్తికి తగినట్లుగా నిధులు, ఉద్యోగాలు, విద్యా అవకాశాలు దక్కాలంటే ప్రతి కులం సంఖ్య స్పష్టంగా లెక్కల రూపంలో బయటకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ లెక్కల ఆధారంగానే బడుగు వర్గాలకు సంపూర్ణ న్యాయం లభిస్తుందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఒక అధికారిక సమావేశం అనంతరం బీజేపీ నాయకులు అనుసరించిన తీరును మంత్రి పొన్నం తీవ్రంగా తప్పుబట్టారు. ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే హాజరైన సమావేశ వేదికను బీజేపీ నేతలు శుద్ధి చేయడాన్ని ఒక అనాగరిక చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో దాదాపు 15 సార్లు ఎన్నికల్లో విజయం సాధించిన ఒక సీనియర్ దళిత ప్రజాప్రతినిధి పట్ల ఇలాంటి వివక్షాపూరిత వైఖరిని ప్రదర్శించడం అత్యంత హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఈ రకమైన మనువాద ఆలోచనా ధోరణి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన పవిత్ర రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న ఇటువంటి వివక్ష ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తుందని ఆయన హెచ్చరించారు. అట్టడుగు వర్గాల నాయకులను అవమానించే సంస్కృతిని దేశ ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యవాదులు దీనిని ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఘటన సమానత్వ భావనపై జరిగిన ప్రత్యక్ష దాడిగా ఆయన అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం తన పద్ధతిని మార్చుకొని ప్రస్తుతం విడుదల చేసిన 40 ప్రశ్నల సర్వే జాబితాను వెంటనే సవరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గట్టిగా డిమాండ్ చేశారు. దేశంలో అత్యధిక సంఖ్యలో నివసిస్తున్న ఓబీసీల వివరాల నమోదుకు ప్రత్యేక కాలమ్‌ను సర్వేలో చేర్చడం తక్షణ కర్తవ్యమని సూచించారు. దేశ భవిష్యత్తు, బడుగు వర్గాల సమగ్ర సాధికారత ఆధారపడి ఉన్న ఈ కీలక అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి సమగ్ర లేఖ రాస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర సామాజిక సర్వేను విజయవంతంగా చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. కేంద్రం కూడా అదే చిత్తశుద్ధితో జాతీయ స్థాయిలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం కొనసాగితే బడుగు, బలహీన వర్గాల ప్రజలతో కలిసి జాతీయ స్థాయిలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యమని, కేంద్రం ఈ బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటాన్ని చివరివరకు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల గొంతు కోస్తున్న కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి**



టెలికాన్ఫరెన్స్ సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. గత గులాబీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఈ అద్భుతమైన పథకాల ద్వారా రాష్ట్రంలోని లక్షలాది పేద కుటుంబాలకు ఘనమైన ఆర్థిక భరోసా లభించిందని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రస్తుత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచార సమయంలో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే కుట్ర పూరిత ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు దాదాపు 13 వేల కోట్ల రూపాయల భారీ ఆర్థిక సాయాన్ని పారదర్శకంగా అందించామని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రారంభంలో కేవలం 51 వేల రూపాయలతో మొదలైన ఈ ఆర్థిక సాయాన్ని దశలవారీగా 75 వేల 116 రూపాయలకు, ఆ తర్వాత ఏకంగా లక్షా నూట పదహారు రూపాయలకు పెంచిన చారిత్రాత్మక విషయాన్ని ఆయన అందరికీ ప్రస్తావించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత అర్హులైన నిరుపేద లబ్ధిదారులు ఈ సాయం కోసం సర్కారీ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివాహాలు జరిగి చాలా కాలం గడిచిపోయినప్పటికీ ఇంతవరకు ఎలాంటి సాయం అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న అనేక కుటుంబాలు రాష్ట్రంలో చాలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న అర్హులైన పేదల దరఖాస్తులను వెంటనే పరిశీలించి తక్షణమే ఆర్థిక సాయం విడుదల చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. హైకోర్టులో ఈ పథకాలకు సంబంధించిన కేసు విచారణ జరుగుతున్న తరుణంలో ప్రభుత్వం ఏకంగా నాలుగుసార్లు న్యాయస్థానం నుంచి గడువు కోరిందని, అయినప్పటికీ ఇప్పటివరకు సరైన కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ఆయన తీవ్రమైన ప్రశ్నలు సంధించారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలవాల్సిన సంక్షేమ పథకాన్ని కాపాడే దిశగా ప్రస్తుత పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, దీనికోసం ప్రభుత్వం ఎందుకు కనీస చొరవ చూపలేదని ఆయన నిలదీశారు. కేవలం నిధుల విడుదల అంశం మాత్రమే కాకుండా ఇది పేదల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా పేద కుటుంబాల వివాహ వేడుకలు భారంగా మారుతున్నాయని, ఈ విషయమై ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కళ్యాణలక్ష్మి అలాగే షాదీ ముబారక్ పథకాలు కేవలం సాధారణ సంక్షేమ పథకాలు మాత్రమే కావని, ఇవి పేద మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డలకు కొండంత ఆర్థిక భరోసా కల్పించే అత్యున్నత కార్యక్రమాలని కేటీఆర్ విశదీకరించారు. ఈ పథకాలను గనుక పూర్తిగా నిలిపివేస్తే భవిష్యత్తులో ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్రమైన వ్యతిరేకత ఎదురుకావడం తథ్యమని ఆయన గట్టిగా హెచ్చరించారు. రేపటి నిరసన ప్రదర్శనల్లో పార్టీ నాయకులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు అలాగే పార్టీ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన సూచించారు. ప్రతి నియోజకవర్గ ఇన్‌చార్జి స్థానిక ముఖ్య నాయకులతో సక్రమంగా సమన్వయం చేసుకుంటూ ఈ నిరసన కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆయన ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా అన్ని స్థాయిల్లోనూ కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో అలాగే ప్రతి వార్డులోనూ పర్యటించి కాంగ్రెస్ పార్టీ నాయకులను కళ్యాణలక్ష్మి ఏమైంది, షాదీ ముబారక్ ఏమైంది, ఎన్నికల్లో ఇచ్చిన తులం బంగారం ఎప్పుడు ఇస్తారంటూ ప్రజలు నిలదీసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో రకరకాల హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ తీరును ఎక్కడికక్కడ నిలదీయాలని ఆయన సూచించారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసేలా ప్రభుత్వంపై ప్రజాసమస్యల ద్వారా ఒత్తిడిని మరింత పెంచాలని ఆయన కోరారు. ప్రజా ఉద్యమాలను విస్తృతం చేయడం ద్వారా మాత్రమే అధికార పక్షం తప్పులను సరిదిద్దేలా ఒత్తిడి తెవగలమని ఆయన అభిప్రాయపడ్డారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన గత బీఆర్ఎస్ పాలనను ప్రజలు ఇప్పుడు తీవ్రంగా గుర్తుచేసుకుంటున్నారని, ప్రస్తుత పాలకుల మోసపూరిత వైఖరిని ప్రజల ముందరికి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే సంక్షేమ పథకాలను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ అనాలోచిత విధానాలకు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. ప్రజాధనంతో నడవాల్సిన సంక్షేమ కార్యక్రమాలను నీరుగార్చే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన తరిమి కొడతారని ఆయన హెచ్చరించారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో అందిన ఆర్థిక సాయం నేడు కాంగ్రెస్ హయాంలో ఎందుకు నిలిచిపోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన గొప్ప పథకాలను రద్దు చేయాలనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఆయన స్పష్టం చేశారు. పేదల పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

# కార్పొరేట్‌కు ధీటుగా టిమ్స్!

**మొదటిపేజీ తరువాయి**



ఇవ్వడం వైద్య రంగంలో మైలురాయి. రోగులకు క్లిష్టమైన సర్జరీలు వేగంగా నిర్వహించేందుకు 31 మేజర్, 6 మైనర్ ఆపరేషన్ థియేటర్లను ఇందులో సమకూర్చారు. ఈ అధునాతన వసతులు సామాన్యుల ప్రాణాలకు భరోసాగా నిలుస్తాయి. ఈ నిర్మాణ బాధ్యతలను మేఘా ఇంజినీరింగ్ సంస్థ విజయవంతంగా పూర్తి చేసి ప్రజల సేవలో ముందుకు నిలిపింది. క్లాసిక్ ఆర్కిటెక్చర్‌తో అద్భుత శోభతో కనిపించే ఈ వైద్య సముదాయాన్ని ప్రభుత్వం నాలుగు ప్రధాన బ్లాకులుగా విభజించి నిర్మించింది. బ్లాక్‌ఏలో క్రిటికల్ ఎమర్జెన్సీ విభాగాలు, 15 ప్రధాన ఆపరేషన్ థియేటర్లు, 30 ఐసీయూ పడకలు, స్టెరైల్ సర్వీస్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. బ్లాక్‌బీలో ప్రతిరోజూ వచ్చే రోగుల కోసం ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లు, సెంట్రల్ ఫార్మసీ, కార్డియాక్ ఆపరేషన్ థియేటర్, లీనాక్ ఆధారిత న్యూక్లియర్ మెడిసిన్, రెండు అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్‌లు కొలువుదీరాయి. బ్లాక్‌సీ విభాగంలో అధునాతన రేడియాలజీ, పాథాలజీ ల్యాబ్‌లు, జనరల్ వార్డులు, ప్రత్యేక ప్రైవేట్ వార్డులు, వీఐపీ సూట్లను నిర్మించారు. ఇక బ్లాక్‌డీని పరిపాలనా కార్యకలాపాలు, వైద్య విద్య బోధన కోసం కేటాయించడంతో పాటు 200 మంది సామర్థ్యంగల ఆడిటోరియం సిద్ధం చేశారు. సమగ్ర వ్యాధి నిర్ధారణ సేవల కోసం 17 పాథాలజీ ల్యాబ్‌లు, 12 మైక్రోబయాలజీ ల్యాబ్‌లు, 10 బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లు, 5 ప్రత్యేక ల్యాబ్‌లను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దారు. రోగులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా ప్రతి విభాగం స్పష్టమైన అనుసంధానంతో ఉండడం వల్ల ప్రజలకు చికిత్స త్వరగా సులువుగా పూర్తవుతుంది. ఈ ఏర్పాట్లు ప్రభుత్వ వైద్య రంగంలో సరికొత్త వేగాన్ని తెస్తాయి. దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రుల చరిత్రలో తొలిసారిగా కృత్రిమ మేధతో పనిచేసే అత్యాధునిక న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థను టిమ్స్‌లో ఏర్పాటు చేశారు. సీల్డ్ ట్యూబ్‌లు, హై ఎయిర్ ప్రెషర్ ద్వారా రక్తం నమూనాలు, కీలక ఔషధాలు, రిపోర్టులను ల్యాబ్‌లు, ఫార్మసీ, బ్లడ్ బ్యాంక్ విభాగాలకు కేవలం 1 నుంచి 2 నిమిషాల్లోనే సురక్షితంగా చేరుస్తారు. దీనివల్ల రిపోర్టుల కోసం గంటల తరబడి వేచి ఉండే శ్రమ తప్పడంతో పాటు ఫలితాల కచ్చితత్వం పెరుగుతుంది. అవయవ మార్పిడి, కార్డియాక్ సైన్సెస్, ఆంకాలజీ, న్యూరోసైన్సెస్, నెఫ్రాలజీ, ట్రామా కేర్ అనే 6 కీలక విభాగాలలో ఈ ఆసుపత్రిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా రూపుదిద్దారు. కాలేయం, కిడ్నీ, గుండె లాంటి మల్టీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్రచికిత్సలకు అత్యాధునిక సదుపాయాలు కల్పించారు. నిరంతర ఐసీయూ బ్యాకప్‌తో ఏకంగా 30 క్లినికల్ విభాగాలు ఇక్కడ రోగుల ప్రాణాలు కాపాడేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. క్యాన్సర్ రోగుల చికిత్సలో అత్యాధునిక రేడియోథెరపీ అందించే లీనాక్ వ్యవస్థ సైతం సిద్ధంగా ఉంది. ఈ సరికొత్త ఏఐ సాంకేతిక పద్ధతులు క్లిష్టమైన అత్యవసర సమయాల్లో వైద్యులకు వెంటనే సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఎంతగానో సాయపడి ఎంతోమంది ప్రాణాలను నిలబెడతాయి, నిజంగా ఇది చాలా గొప్ప పరిణామం. అత్యాధునిక స్కానింగ్ విభాగంలో రోగుల అంతర్గత సమస్యలను అత్యంత స్పష్టంగా గుర్తించే 3.0 టెస్లా ఎంఆర్ఐ, సెకన్లలో స్కాన్ చేసే 128 స్లైస్ సీటీ స్కానర్, మహిళల కోసం ప్రత్యేక మామోగ్రఫీ యూనిట్, 5 హైటెక్ ఎక్స్‌రే యంత్రాలను అమర్చారు. రోగులకు తోడుగా వచ్చే బంధువులు, సహాయకుల కోసం జీ+5 అంతస్తులతో నిర్మించిన ధర్మశాలలో 200 మందికి బస చేసేలా సకల సౌకర్యాలు కల్పించారు. 30 మృతదేహాల భద్రపరిచే సామర్థ్యంగల మార్చురీతో పాటు సెంట్రల్ కిచెన్, అత్యాధునిక లాండ్రీ, వైద్య వాయు సరఫరా పైప్‌లైన్ కోసం ప్రత్యేక బ్లాకులు నిర్మించారు. ఈ ప్రాజెక్టును ఈపీసీ పద్ధతిలో చేపట్టిన ప్రముఖ సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్), నిర్మాణ సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా 35 లక్షల సురక్షిత పని గంటలను నమోదు చేసి భద్రతలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పింది.

# ఇష్టారాజ్యంగా త్రినేత్ర వైన్స్ ముందు పార్కింగ్



### పర్యావేక్షణ లోపం.. కీసరగుట్టకు వచ్చే భక్తులకు శాపం

**కీసర,విశాల భారతి :**

కీసరలోని త్రినేత్ర వైన్స్ ముందు వాహనాల పార్కింగ్ ఇష్టారాజ్యంగా మారడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వైన్స్ వద్ద వాహనాల పార్కింగ్‌పై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చే వారుj తమ వాహనాలను రోడ్డుకు ఆనుకుని ఎక్కడపడితే అక్కడ నిలిపివేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కీసర నుంచి కీసరగుట్టకు వెళ్లే మార్గంలో మద్యం దుకాణాలు లేకపోవడంతోపాటు, అంకిరెడ్డిపల్లి, బోగారం, వన్నిగూడ తదితర పరిసర గ్రామాల నుంచి కూడా పలువురు మద్యం కొనుగోలు కోసం త్రినేత్ర వైన్స్‌కు వస్తుంటారు. వైన్స్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో కొనుగోలుదారుల వాహనాలు షాపు ముందు నుంచి ప్రధాన రహదారి వరకు నిలిచిపోతున్నాయి. దీనికి తోడు వైన్స్ పరిసరాల్లోని దుకాణాలు రహదారిని ఆనుకుని ఏర్పాటు కావడంతో రాకపోకలకు మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోందని అంటున్నారు.

**శ్రావణమాసంలో మరింత ఇబ్బంది.**

ప్రస్తుతం శ్రావణమాసం ప్రారంభం కావడంతో తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రాక పెరిగింది. హైదరాబాద్ నగరంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కీసరగుట్టకు తరలివస్తున్నారు. ప్రధాన చౌరస్తాకు సమీపంలోనే వైన్స్ ఉండటంతో అక్కడి అక్రమ, ఇష్టారాజ్య పార్కింగ్ కారణంగా కీసరగుట్టకు వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

**అధికారులు దృష్టి సారించాలి.**

కీసరలోని త్రినేత్ర వైన్స్ వద్ద పార్కింగ్‌ను క్రమబద్ధీకరించి, ప్రధాన రహదారిపై వాహనాలుj నిలపకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కీసర పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా వైన్స్ పరిసరాలను పరిశీలించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తుల రాక పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# హైదరాబాద్ సిటీ పోలీస్ పోస్టులు భర్తీ

- హైదరాబాద్ పోలీసు శాఖలో 150 ఎస్పీవో పోస్టులు
- మాజీ సైనికులు, పారామిలటరీ సిబ్బందికి అవకాశం
- నెలకు రూ.26,000 గౌరవ వేతనం చెల్లింపు
- పెట్లబుర్జ్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో దరఖాస్తులు
- చివరి తేదీ ఆగస్టు 25, సాయంత్రం 5 గంటలు
- ఆన్‌లైన్ దరఖాస్తు లేదు, పూర్తిగా ఆఫ్‌లైన్ విధానం




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ నగర పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. వివిధ విభాగాల్లో సేవలందించేందుకు ఉద్దేశించిన నూతన నియామకాల ప్రక్రియను ప్రారంభించింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే తాత్కాలిక ప్రాతిపదికన పలు ఖాళీల భర్తీకి ప్రకటన జారీ చేశారు. అర్హత కలిగిన అనుభవజ్ఞులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను అధికారికంగా కోరుతున్నారు. ఈ ప్రత్యేక నియామకాల ద్వారా మొత్తం నూట యాభై పోస్టులను భర్తీ చేయనున్నారు. నిరుద్యోగ యువతకు కాకుండా ప్రత్యేకంగా సేవారంగంలో అనుభవం ఉన్న మాజీల కోసం ఈ అవకాశం కల్పించారు. నగర పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో ఈ మొత్తం ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతున్నది. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ తాత్కాలిక నియామకాల ప్రక్రియలో భాగంగా ప్రత్యేక పోలీసు అధికారి పోస్టులను భర్తీ చేయనున్నారు. దేశం కోసం గతంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మాజీ సైనికులకు ఇందులో సముచిత స్థానం దక్కింది. వారితో పాటు మాజీ పారామిలటరీ బలగాల సిబ్బంది కూడా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి పూర్తి అర్హులుగా నిలిచారు. అలాగే ప్రభుత్వ రంగంలో సేవలందించి వైదొలిగిన రిటైర్డ్ పోలీసు సిబ్బంది కూడా ఈ జాబితాలో చేరారు. సమాజంలో నేరాల నియంత్రణకు తమ వంతు సహకారం అందించేందుకు వీరందరికీ అద్భుతమైన అవకాశం లభించింది. గతంలో ఆయా రంగాలలో అర్జించిన అనుభవం నగర పోలీసు శాఖకు ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఈ పోస్టుల భర్తీ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ మరింత వేగవంతం అవుతుందని పోలీసు యంత్రాంగం గట్టిగా విశ్వసిస్తున్నది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ ప్రత్యేక ఉద్యోగాలకు దరఖాస్తు చేసే అభ్యర్థులకు వయస్సు విషయంలో కొన్ని నిర్దిష్టమైన నిబంధనలను అధికారులు విధించారు. మాజీ సైనికులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే వారి వయస్సు ఖచ్చితంగా యాభై ఎనిమిది సంవత్సరాల లోపు ఉండాలి. అదే విధంగా రిటైర్డ్ పారామిలటరీ బలగాలు అలాగే మాజీ పోలీసు సిబ్బంది పదవీ విరమణ పొంది కేవలం రెండేళ్లు దాటకూడదు. అంటే పదవీ విరమణ పొందిన రెండేళ్లలోపు వారై ఉంటేనే వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులవుతారు. ఈ రెండో వర్గానికి చెందిన అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిని అరుట రెండేళ్లుగా నిర్ణయించడం జరిగింది. నిబంధనలను అతిక్రమించిన వారి దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే అవకాశం లేదని స్పష్టం చేశారు. వయోపరిమితి నిబంధనలను పరిశీలించిన తర్వాతే తదుపరి ఎంపిక ప్రక్రియను అధికారులు ముమ్మరం చేయనున్నారు. ఈ ప్రత్యేక పోలీసు అధికారి పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ప్రభుత్వం తరపున ఆకర్షణీయమైన గౌరవ వేతనం లభిస్తుంది. అర్హత ఆధారంగా ఎంపికైన ప్రతి ఒక్కరికీ ప్రతి నెలా ఇరవై ఆరు వేల రూపాయల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ ఆర్థిక భద్రత మాజీ ఉద్యోగులకు ఎంతో ఊరటనిస్తుందని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజు నుంచి నిబంధనల ప్రకారం వేతనాల చెల్లింపు సకాలంలో జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగ నిబంధనలకు లోబడి విధులు నిర్వర్తించే వారికి ఈ వేతనం తగిన విధంగా ఉంటుందని భావిస్తున్నారు. ఆర్థిక ప్రయోజనాలతో పాటు సమాజానికి తిరిగి సేవ చేసే అవకాశం లభించడం పట్ల అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా తమ అనుభవాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలను తమ వెంట తప్పనిసరిగా తీసుకెళ్లాలి. ప్రధానంగా సర్వీస్ నుంచి డిశ్చార్జ్ అయిన పత్రం లేదా రిటైర్మెంట్ సర్టిఫికెట్ ఒరిజినల్ కాపీ ఉండాలి. దీనితో పాటు గుర్తింపు కోసం ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఎస్‌బీఐ బ్యాంక్ పాస్‌బుక్ సమర్పించాలి. ఓటరు ఐడీ కార్డు, కుల ధృవీకరణ పత్రం, మూడు సరికొత్త పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు కూడా అవసరం ఉంటాయి. ఒకవేళ డ్రైవర్ పోస్టులకు దరఖాస్తు చేయాలనుకుంటే ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఈ పత్రాలన్నింటినీ ఒకటికి రెండు సార్లు సరిచూసుకుని దరఖాస్తు కేంద్రానికి అభ్యర్థులు వెళ్లాలి. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని ధృవీకరణ పత్రాలను పక్కాగా సమర్పిస్తేనే దరఖాస్తులు త్వరగా పరిశీలనకు నోచుకుంటాయి. ఈ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటును అధికారులు కల్పించలేదు. అభ్యర్థులు పూర్తిగా ఆఫ్‌లైన్ విధానంలోనే తమ దరఖాస్తులను అందజేయాల్సి ఉంటుంది. హైదరాబాద్ నగరంలోని పెట్లబుర్జ్ ప్రాంతంలో ఉన్న సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఎస్పీవో కార్యాలయానికి నేరుగా వెళ్లాలి. దరఖాస్తుదారులు స్వయంగా కార్యాలయానికి హాజరై తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేయాలి. ఈ దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు ఇరవై ఐదవ తేదీని తుది గడువుగా ఖరారు చేశారు. ఆ రోజు సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తామని అధికారులు ప్రకటించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబోమని తేల్చి చెప్పారు. కాబట్టి అర్హత కలిగిన మాజీ ఉద్యోగులు ఆలస్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# 'టీజీ చాలా సేఫ్'

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజారోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ఒక చారిత్రక విప్లవాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. ప్రజలకు నిరంతరం నాణ్యమైన సురక్షితమైన ఆహార పదార్థాలు, ప్రాణరక్షక ఔషధాలు మాత్రమే అందేలా పటిష్టమైన చర్యలు ప్రారంభించింది. నిత్యావసర వినియోగ వస్తువులలో జరుగుతున్న కల్తీని పూర్తిగా అరికట్టడానికి విశేష ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా గత కొన్నేళ్లుగా వేర్వేరు పరిపాలనా విభాగాల కింద విడివిడిగా విధులు నిర్వహిస్తున్న ఆహార భద్రత యంత్రాంగాన్ని, ఔషధ నియంత్రణ విభాగాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ ప్రభుత్వం సమగ్రంగా విలీనం చేసింది. ఈ రెండు కీలక విభాగాలను ఏకం చేయడం ద్వారా సరికొత్త ఏకీకృత నియంత్రణ అధికార సంస్థను రాష్ట్రంలో అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ నూతన వ్యవస్థకు తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ అంటే సంక్షిప్తంగా టీజీ సేఫ్ అనే పేరును ఖరారు చేస్తూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక ఉత్తర్వులను వెంటనే అధికారికంగా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఆవిర్భవించిన ఈ సంస్థ పాలనా పగ్గాలను సమర్థవంతమైన నాయకత్వానికి అప్పగించే లక్ష్యంతో సీనియర్ ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతిని మొదటి కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం ప్రత్యేక జీవోను జారీ చేసింది. ఆయన గతంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ హోదాలో బాధ్యతలు చేపట్టి ఎన్నో సంచలనాత్మక దాడులు నిర్వహించారు. నకిలీ మందుల తయారీ కేంద్రాలపై ఉక్కుపాదం మోపుతూ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఆయనకున్న అపారమైన అనుభవం, చట్టాలను కచ్చితంగా అమలు చేసే నిబద్ధత ఈ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. రెండు విభాగాల పరిపాలనా సమన్వయాన్ని వేగవంతం చేయడానికి, తనిఖీలను విస్తృతం చేయడానికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి. నూతన కమిషనర్ రాకతో విధి నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం మరింత పెరుగుతాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా వినియోగదారుల హక్కులను రక్షించడంలో



ఈ నియామకం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం స్పష్టంగా వివరించి చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా ఆహార సంబంధిత వ్యాపార కార్యకలాపాలు హోటళ్లు రెస్టారెంట్ల సంఖ్య వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. నాణ్యత లోపించిన కల్తీ ఆహార పదార్థాలను, నిషేధిత నకిలీ ఔషధాల విక్రయాలను సంపూర్ణంగా నిలువరించి అమాయక ప్రజల ప్రాణాలను రక్షించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టమైంది. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం రెండు వేల ఆరు నిబంధనలు, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం పందొమ్మిది వందల నలభై చట్టాలను క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయనున్నారు. రెండు రంగాల ప్రాథమిక ఆశయాలు ప్రజా సంక్షేమం, నాణ్యతా ప్రమాణాల పరిరక్షణ, సురక్షిత జీవన ప్రమాణాల కల్పనతో పెనవేసుకుని ఉన్నాయని ప్రభుత్వం తెలియజేసింది. ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ఏ చిన్న తప్పిదాన్ని కూడా ఉపేక్షించబోమని పాలకులు ప్రకటించారు. నిరంతర ఆకస్మిక తనిఖీలు చేపట్టడం ద్వారా అక్రమార్కుల గుండెల్లో భయం పుట్టించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ప్రతి వినియోగదారుడికి స్వచ్ఛమైన వస్తువులు అందేలా చూడటం రాష్ట్ర బాధ్యతని ఈ సందర్భంగా ఉన్నత స్థాయి సమీక్షలో స్పష్టంగా తేల్చి చెప్పడం జరిగింది. నూతనంగా ఏర్పాటైన టీజీ సేఫ్ పరిపాలనా వ్యవస్థలో పలు కీలక విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయనున్నాయి. ఇందులో భాగంగా ఔషధ పరిపాలన, ఆహార భద్రత, ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ ప్రాసిక్యూషన్, లేబొరేటరీ, సాధారణ పరిపాలనా విభాగాలు బాధ్యతలు స్వీకరిస్తాయి. క్షేత్రస్థాయి అధికారులకు చట్టబద్ధంగా సంక్రమించిన అధికారాలు యథావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం జీవోలో విశదీకరించింది. ఎక్కడా ఎవరి విధులకు ఆటంకం కలగకుండా మునుపటి కంటే వేగంగా స్పందించేలా చర్యలు తీసుకుంటున్నారు. దేశంలోని ఇతర అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్న ఉత్తమ పద్ధతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నారు. న్యాయపరమైన వివాదాలు తలెత్తకుండా పకడ్బందీగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ప్రయోగశాలల సామర్థ్యాన్ని మరింత పెంచి నమూనాల ఫలితాలు త్వరగా వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అధికారుల అధికారాలకు ఎలాంటి భంగం కలగకుండా చూడటం వలన వారి పనితీరు మెరుగుపడుతుందని యంత్రాంగం భావిస్తోంది. కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేసి నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా న్యాయ విభాగం పనిచేస్తుందని ప్రభుత్వం ఈ సందర్భంగా స్పష్టంగా తెలిపింది. సమకాలీన అవసరాలకు అనుగుణంగా నియంత్రణ విధానాలను సమూలంగా ఆధునికీకరించేందుకు, ప్రస్తుత పాలనా యంత్రాంగాల పనితీరును లోతుగా సమీక్షించేందుకు ఒక ఉన్నత స్థాయి రాష్ట్ర కమిటీని ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేయనుంది. నూతన సాంకేతిక వ్యవస్థాగత ఆధునికీకరణ, సర్వీస్ నిబంధనల సమన్వయం, క్షేత్రస్థాయి తనిఖీ కేంద్రాలు, ప్రయోగశాలల మౌలిక వసతుల విస్తరణ తదితర అంశాలపై ఈ కమిటీ సమగ్ర అధ్యయనం జరుపుతుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్న అత్యాధునిక విధానాలను పరిశీలించి, పటిష్టమైన సురక్షిత నియంత్రణ యంత్రాంగాన్ని అభివృద్ధి చేయడానికి తగిన విలువైన సూచనలను ప్రభుత్వానికి అందజేస్తుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్తులో ప్రజారోగ్య రక్షణ వ్యవస్థ మరింత పటిష్టంగా బలపడనుంది. తెలంగాణ ప్రజలకు నమ్మకమైన పరిశుభ్రమైన ఆహారం, ప్రామాణికమైన మందులు లభించేలా చేయడంలో ఈ విలీనం ఒక నూతన అధ్యాయాన్ని సృష్టిస్తుంది. ప్రజల జీవితాలకు భరోసా కల్పిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఈ చర్యలు బాటలు వేస్తాయని పాలక వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు అధికారికంగా తెలియజేసి ముగించడం జరిగింది.

# 17 నుంచి మండల స్థాయిలో ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- మండల ప్రజలు దరఖాస్తులను స్థానికంగానే అందజేయాలి
- సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు

**విశాల భారతి, పెద్దపల్లి :** ప్రజల సౌకర్యార్థం ఆగస్టు 17 నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను సంబంధిత మండల స్థాయి అధికారులకు ప్రజావాణి కార్యక్రమంలో అందజేయాలని సూచించారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించనున్న నేపథ్యంలో దరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువగా పరిపాలన సేవలు అందించడంతో పాటు స్థానికంగానే సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో మండల స్థాయి ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణిలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు.



# పాపన్న జయంతి వేళ గౌడుల గళం

- ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- గౌడుల కులవృత్తిని కాపాడాలి.. పెండింగ్‌లో ఉన్న రూ.17 కోట్ల నిధులను తక్షణమే విడుదల చేయాలి
- జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి
- పాపన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి
- బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్




**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :**

తెలంగాణ వీరుడు, బహుజన చైతన్యానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా గౌడుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గౌడ కులవృత్తిని బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేస్తే వృత్తిదారుల జీవనోపాధి మరింత సంక్షోభంలోకి నెట్టబడుతుందని అన్నారు. ఆగస్టు 18న ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే విగ్రహావిష్కరణతోనే బాధ్యత ముగియకుండా పాపన్న ఆశయాలకు అనుగుణంగా గౌడుల సంక్షేమానికి కీలక నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

**రూ.17 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలి**

తెలంగాణలోని 33 జిల్లాల్లో కల్లుగీత వృత్తి నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన వృత్తిదారుల కుటుంబాలకు, ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన బాధితులకు అందాల్సిన సుమారు రూ.17 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని వెంకటేష్ గౌడ్ తెలిపారు. పాపన్న జయంతి రోజునే ఆ నిధులను విడుదల చేసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**పాపన్న భవన్‌కు రూ.50 కోట్లు కేటాయించాలి**

గత ప్రభుత్వం కోకాపేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిందని గుర్తుచేస్తూ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించాలని కోరారు. గౌడ కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు మంజూరు చేసి కులవృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు.

**జనగామకు 'పాపన్న జిల్లా' పేరు పెట్టాలి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు అందించేందుకు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, పాపన్న జయంతి రోజున జనగామ జిల్లాకు *''సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా''*గా అధికారికంగా నామకరణం చేయాలని బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. పాపన్న జయంతిని కేవలం ఉత్సవంగా కాకుండా గౌడుల సంక్షేమానికి మలుపుతిప్పే రోజుగా ప్రభుత్వం మార్చాలని అన్నారు. గౌడులు, కల్లుగీత వృత్తిదారులు, పాపన్న వారసుల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు అందించే నిజమైన నివాళి అని బొంగు వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు.

### హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలి

కల్లుగీత వృత్తిదారులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా మోపెడ్ల పంపిణీ, వైన్స్ దుకాణాల్లో 25 శాతం వాటా కల్పించే అంశాలను పాపన్న జయంతి ఉత్సవాల సందర్భంగా అధికారికంగా ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు భద్రత, ఆర్థిక భరోసా కల్పించేలా సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాలని కోరారు.

# సోనియా గాంధీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

**విశాలభారతి, జాతీయం:**

ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు రాజకీయ రచ్చకు దారితీశాయి. జాతీయ గీతం వందేమాతరం ఆలపిస్తుండగా, దానిని మధ్యలోనే ఆపేయాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సైగ చేశారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్‌లో జరిగిన బహిరంగ సభలో ఈ విషయాన్ని ప్రస్తావించిన ఆయన, సదరు దృశ్యాలను దేశమంతా టీవీల ద్వారా చూసిందని పేర్కొన్నారు. జాతీయ గీతాన్ని సగంలోనే ఆపేయాలని ఎవరైనా ఎలా భావిస్తారని ప్రశ్నించిన షా, ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలని ధ్వజమెత్తారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆ పార్టీ వందేమాతరంతో ముడిపడి ఉన్న గొప్ప త్యాగాలను కూడా మర్చిపోయిందని విమర్శించారు. ఏమాత్రం సిగ్గు ఉన్నా బంకించంద్ర ఛటర్జీకి, దేశ ప్రజలకు కాంగ్రెస్ బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సోనియా గాంధీని ఉద్దేశించి, దేశ ప్రజలు ఆమె తీరును నిశితంగా గమనిస్తున్నారని, ప్రజలు ఆమెను ఎన్నటికీ క్షమించరని ఆయన హెచ్చరించారు. అమిత్ షా చేసిన ఈ సంచలన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ అంతే తీవ్రంగా ఖండించింది. ఇదంతా పచ్చి అబద్ధమని ఆ పార్టీ అధికార ప్రతినిధి ఉదిత్ రాజ్ కొట్టిపారేశారు. ఆ వేడుకల్లో సోనియా గాంధీ సైగ చేసింది వందేమాతరం ఆపాలని కాదని, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఆయన ఎక్కువసేపు నిలబడలేక ఇబ్బంది పడుతున్నారని, ఆయన కోసం కుర్చీ తీసుకురావాలని సైగ చేశారని వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ నేతలు అసలు సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటువంటి ఫేక్ వివాదాలు సృష్టిస్తోందని ఆయన మండిపడ్డారు. తప్పుడు ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగారు. రాజకీయ విమర్శలతో అమిత్ షా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, నిజాలను వక్రీకరిస్తూ వివాదాన్ని పెంచి పోషిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అసహనం వ్యక్తం చేశాయి. అసలు వాస్తవాలను గమనించకుండానే అమిత్ షా ఇంతటి తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ఆరెస్సెస్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. ఆర్ఎస్ఎస్ ఐదు దశాబ్దాల పాటు జాతీయ జెండాను ఎగురవేయలేదని, జాతీయ జెండాను ఆమోదించకుండా అది కాషాయ రంగులోనే ఉండాలని పట్టుబట్టిందని ఆరోపించారు. దేశభక్తి గురించి పాఠాలు చెబుతున్న ఆరెస్సెస్‌కు అటువంటి చరిత్ర ఉందని, ఆ చరిత్ర ఉన్నందుకు అమిత్ షా ఎప్పుడు క్షమాపణలు చెబుతారని ఆయన నిలదీశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత విషయాలను బయటకు తీసి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తున్నాయని, దేశాభివృద్ధి గురించి మాట్లాడాల్సిన హోంమంత్రి ఇలాంటి విషయాలపై స్పందించడం హాస్యాస్పదమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాన్ని, త్యాగాలను అమిత్ షా మర్చిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. దేశాన్ని తప్పుదోవ పట్టించే చర్యలకు ఆ పార్టీ పాల్పడుతోందని, రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య పద్ధతులను గౌరవించడం నేర్చుకోవాలని ఉదిత్ రాజ్ హితవు పలికారు. ఇరు పార్టీల మధ్య ఈ వాగ్వాదం రాజకీయ వేడిని మరింత పెంచింది. రాజస్థాన్ సభలోనే మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని అమిత్ షా ప్రత్యేకంగా ప్రశంసించారు. అంతర్జాతీయ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, దేశ గౌరవం కోసం పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ఆయన ధైర్యాన్ని కొనియాడారు. మారుమూల గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీని కల్పించడమే కాకుండా, గిరిజన అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన ఘనత వాజ్‌పేయిదేనని ఆయన కొనియాడారు. ఆ గొప్ప దార్శనికతను ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కితాబిచ్చారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని షా పేర్కొన్నారు. దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో అటల్ బిహారీ వాజ్‌పేయి చూపిన బాటలో తాము నడుస్తున్నామని తెలిపారు. దేశ సంపదను, భద్రతను కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజలంతా ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఇదే సభలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ కూడా కేంద్ర హోంమంత్రిని ప్రశంసలతో ముంచెత్తారు. అమిత్ షా నాయకత్వంలో దేశ సరిహద్దులు ఎంతో సురక్షితంగా ఉన్నాయని, ఆయన కఠిన నిర్ణయాల వల్ల మావోయిస్టుల ఏరివేత సాధ్యమైందని కొనియాడారు.



# పదేళ్లలో ఏం చేశారు?

**మొదటిపేజీ తరువాయి**



పోస్టులను భర్తీ చేయకుండా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఎందుకు ఉంచారో కేటీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అనేక పరీక్షల పేపర్ లీకేజీలు జరిగి నిరుద్యోగ యువత భవిష్యత్తు నాశనమైందని ఆరోపించారు. ప్రభుత్వ కళాశాలలకు సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సకాలంలో విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన విశ్వవిద్యాలయ విద్యార్థులకు అధికారంలోకి వచ్చాక కనీస గౌరవం దక్కలేదని బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శ్రీలంకను చూసి అది భారతదేశం కంటే ఎంతో గొప్పదని పొగిడే ధైర్యం కేవలం లంకాధిపతి రావణాసురుడికి మాత్రమే ఉంటుందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. నిజమైన రామ భక్తులు ఎవ్వరూ తమ పవిత్ర మాతృభూమిని ఇంతటి హీనమైన చిన్నచూపుతో ఎన్నటికీ చూడలేరని స్పష్టం చేశారు. ఈ గడ్డపై రాజకీయ అధికారం చెలాయించాలని, ఇక్కడి ప్రజల కష్టార్జితమైన నిధులపై పూర్తి ఆధిపత్యం కావాలని కోరుకుంటారని విమర్శించారు. స్వదేశాన్ని మనస్ఫూర్తిగా ప్రశంసించాల్సిన సమయం వచ్చినప్పుడు మాత్రం కొందరికి పొరుగు దేశాలే ఎంతో గొప్పగా కనిపిస్తాయని చురకలు అంటించారు. ప్రాచీన కాలంలో భారతదేశ సంస్కృతిపై దండయాత్రలు చేసిన పరాయి పాలకుల దుష్ట మనస్తత్వం కాలక్రమంలో పైపై వేషధారణలను మార్చుకోవచ్చేమో కానీ, స్వదేశం పట్ల వారి గుండెల్లో దాగి ఉన్న ద్వేషభావం, చులకన భావం ఏమాత్రం మారలేదని ఘాటుగా స్పష్టం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం మాతృభూమి ఔన్నత్యాన్ని తక్కువ చేసి మాట్లాడటం ముమ్మాటికీ క్షమించరాని తప్పు అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఒకవైపు జాతీయ కాంగ్రెస్ పార్టీ దేశభక్తి గీతమైన వందేమాతరం ఆలపించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తుందని బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మన దేశంలోని ప్రతిభావంతులైన యువ ఇంజనీర్లను సమాజానికి ఉపయోగపడని శక్తులుగా హీనంగా చిత్రీకరిస్తూ అవమానిస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు ప్రాంతీయ బీఆర్ఎస్ పార్టీ మన దేశంలో నాణ్యమైన విద్యాసంస్థలు లేవని, విదేశాలే ఎంతో ఉన్నతమైనవని ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. స్వదేశాన్ని నిరంతరం కించపరిచే విధానాలను అవలంబించే ఇలాంటి రాజకీయ నాయకులు, కష్టపడి పనిచేసే సమయంలో కండువాతో చెమట తుడుచుకున్న తనను చూసి దేశభక్తిని ప్రశ్నించడం అత్యంత విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జాతీయ భావాలను అణచివేయాలని చూసే వారికి భారతీయ ఆత్మగౌరవం విలువ తెలియదని స్పష్టం చేశారు. దేశ ఔన్నత్యాన్ని కించపరిచే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన పునరుద్ఘాటించారు. రాజకీయ లబ్ధి కోసం దేశ సమగ్రతను దెబ్బతీసే వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన వెల్లడించారు. దేశ సేవ కోసం తన చివరి శ్వాస విడిచే వరకు త్యాగానికి ప్రతీక అయిన కాషాయ జెండాను, జాతీయ అస్తిత్వమైన మువ్వన్నెల త్రివర్ణ పతాకాన్ని ఎంతో గర్వంగా ధరిస్తానని బండి సంజయ్ భావోద్వేగంగా ప్రకటించారు. ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను చిందించిన ప్రతి ఒక్క చెమట చుక్కను ఈ పవిత్ర భూమి స్వయంగా చూసిందని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో దేశ రక్షణ కోసం, దేశ సమగ్రత కోసం అవసరమైతే తన రక్తాన్ని కూడా చిందేందుకు సిద్ధంగా ఉన్నానని తేల్చి చెప్పారు. విపక్ష నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం తనను ఎన్ని వందల సార్లు ప్రశ్నించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జీవితాంతం నిస్వార్థంగా భారత్ మాతా కీ జై అంటూ నినదించిన ఒక సాధారణ జాతీయవాద కార్యకర్త మనోభావాలను దేశద్రోహ ఆలోచనలు కలిగిన వారు ఎప్పటికీ అర్థం చేసుకోలేరని తన సామాజిక మాధ్యమ వేదిక ద్వారా విడుదల చేసిన అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ విద్యా రంగం, దేశ సమగ్రత, జాతీయ గౌరవం అంశాలపై బండి సంజయ్ వ్యక్తం చేసిన అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తున్నాయి. పదేళ్ల కాలంలో విద్యారంగంలో చోటుచేసుకున్న లోపాలను ఆయన ఒక్కొక్కటిగా బహిర్గతం చేశారు. విద్యా ప్రమాణాల పెంపుదల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన దుయ్యబట్టారు. ఉద్యమకారులకు దక్కాల్సిన సముచిత న్యాయం జరగలేదని, కష్టపడి చదివే పేద విద్యార్థులకు నిధుల కొరత లేకుండా చూడటంలో అలసత్వం ప్రదర్శించారని గట్టిగా విమర్శించారు. మాతృభూమి పట్ల అంకితభావం లేని వారు విమర్శలు చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. దేశ సంస్కృతి, విద్యార్థుల భవిష్యత్తు, దేశభక్తి విషయంలో ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని ఆయన తెగేసి చెప్పారు. రాజకీయ విమర్శలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రత్యర్థులపైనే ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

## శంకర్‌పల్లిలో వరుస చోరీలకు చెక్.. 11 కేసుల్లో మహారాష్ట్ర దొంగల ముఠా హస్తం.. ఇద్దరు అరెస్ట్!




**శంకర్‌పల్లి, విశాల భారతి:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి పరిసర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఆరుగురు సభ్యులతో కూడిన ఈ ముఠాలో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేయగా, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన కొన్ని కుటుంబాలు శంకర్‌పల్లి పరిసర ప్రాంతాల్లో గుడిసెలు ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఉదయం వేళల్లో అడుక్కునే పేరుతో కాలనీల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను రెక్కీ చేసేవారు. ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న అనంతరం పక్కా ప్రణాళికతో ఇంట్లోకి చొరబడి నగదు, విలువైన వస్తువులను అపహరించేవారని పోలీసులు వెల్లడించారు. పోలీసుల విచారణలో ఇప్పటివరకు శంకర్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ఈ ముఠా 11 దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. అరెస్టైన నిందితుల నుంచి దొంగిలించిన సొమ్మును రికవరీ చేసి బాధితులకు అందజేస్తామని పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని డీసీపీ యోగేష్ గౌతమ్ స్పష్టం చేశారు.

## 22ఏ నిషేధిత జాబితాపై అధికారుల ఫోకస్.. రికార్డుల పరిశీలనలో అదనపు కలెక్టర్



**రాజేంద్రనగర్, విశాల భారతి :** రాజేంద్రనగర్ మండలంలోని 22ఏ నిషేధిత జాబితా భూములపై రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఆదివారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి 22ఏ నిషేధిత జాబితాకు సంబంధించిన రికార్డులు, పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సోమవారం ఉదయం 9 గంటలకు రెవెన్యూ శాఖ మంత్రి అధ్యక్షతన నిర్వహించనున్న సమీక్షా సమావేశం నేపథ్యంలో ఈ పరిశీలన చేపట్టారు. మండలంలోని గ్రామాల వారీగా 22ఏ జాబితాలో ఉన్న భూములు, వాటికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, ఆధార పత్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. జాబితాలోని భూముల వివరాలను సంబంధిత రికార్డులు, డాక్యుమెంట్లతో సరి చూసి ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. 22ఏ కింద చేర్చిన భూములకు సంబంధించిన రిజిస్టర్లు, రెవెన్యూ రికార్డులు, ప్రభుత్వ ఉత్తర్వులు, ఇతర ఆధార పత్రాలను క్రమబద్ధంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి గ్రామానికి సంబంధించిన సమాచారాన్ని స్పష్టంగా, ఆధారాలతో కూడిన విధంగా సిద్ధం చేసి సోమవారం జరిగే సమీక్షా సమావేశానికి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ రాములు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో అజాది వేడుకలు

**హాజరైన మంద జగన్**




**సికింద్రాబాద్, విశాల భారతి :** అడ్డగుట్ట పద్మశాలి సంఘం మనోహర్ ఆధ్వర్యంలో ఆజాదీ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం జనరల్ సెక్రెటరీ కల్లేపల్లి రాజు నేత, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్, అడ్డగుట్ట పద్మశాలి సంఘం అధ్యక్షులు మనోహర్, సంఘం నాయకులు ఆడకు శ్రీరాములు, బొడ్డు సంతోష్, చిలువేరి రామకృష్ణ, కారం పూరి, గణేష్, మంద మురళి, చింతకింది మల్లేష్, మంద ఈశ్వర్, స్వర్గం బాబురావు, ఆమంచ రామకృష్ణ, సాయి కిరణ్, తౌటం సతీష్, దుండిగళ్ల శ్రీకాంత్, ఒగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, తిరుమల రవి, చింతకింది రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వెలమకంటి దయాకర్

**శేరిలింగంపల్లివిశాల భారతి;** మియాపూర్ ఎంఏ నగర్‌లో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఇటీవల మృతి చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల చేరాలుకు సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపింది. అనంతరం రాష్ట్ర కమిటీని పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్న వెలమకంటి దయాకర్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పారంది స్వామిని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, పోతరాజు లాలయ్య, జన్ను నరసయ్యలను గౌరవ అధ్యక్షులుగా నియమించారు.



## ప్రజాసేవలో మరింత దూకుడు, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

**వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్‌కు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు**

**చౌటుప్పల్, విశాల భారతి:**

పురపాలక సంఘ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు వినయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, చౌటుప్పల్ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ఆశీస్సులతో మరింత ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి, చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి కోసం పనిచేస్తానని వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ తెలిపారు. ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి నాయకత్వంలో చౌటుప్పల్ మరింత అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని, ప్రజల ఆశలు-ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే తమ లక్ష్యమని గోశిక వినయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం

- **ప్రజల ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుంది**
- **సేవా అధ్యక్షులు ఎండి అతహర్ పాషా**




**చౌటుప్పల్, విశాల భారతి:**

సామాజిక సేవలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో, యశోద హాస్పిటల్ సహకారంతో నేలపట్ల గ్రామంలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. స్వర్గీయ గుర్రం శ్రీధర్ గారి జ్ఞాపకార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గ్రామంలోని పేద ప్రజలకు కంటి, పంటి, గుండెకు సంబంధించిన పలు ప్రత్యేక పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వైద్య నిపుణులు పరీక్షలు చేసి అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వైద్య సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా అధ్యక్షులు ఎండి అతహర్ పాషా మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుంది. సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, కార్యదర్శి దాచేపల్లి రాజు గుప్తా, కోశాధికారి బత్తిని రఘు గౌడ్గా మ ప్రజాప్రతినిధులు సర్పంచ్ గంగాపురం వసంత నాగేష్ గౌడ్, ఉప సర్పంచ్ చిన్నం బాలరాజు, పిల్లలమర్రి శ్రీనివాస్, కోడెం రాములు, గుర్రం ప్రమోద్ కుమార్, గుర్రం వేణు, తిరందాసు జగన్నాథ్, కాసుల వెంకటేశం గౌడ్, గంజి లింగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిబావి లో శ్రావణ మాస బోనాలు

**హాజరైన వల్లారపు**

**సికింద్రాబాద్, విశాల భారతి :** శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా సీతాఫలమండిలోని మేడిబావి ముత్యాలమ్మ పోచమ్మ ఆలయంలో తెదేపా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి వి కృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఫౌండర్ చైర్మన్ కళా ప్రకాష్ వారిని శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు తెలుగురాష్ట్రాల ప్రజలందరిపై అమ్మవార్ల దయ ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించేలా దీవించాలని ప్రార్థించానన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, గరిగె ప్రవీణ్ కుమార్, పొట్టి శ్రీను, జగదీష్ గౌడ్, వెంకటస్వామి, మురళి కృష్ణ, చందర్ ముదిరాజ్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



## 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత




**విశాలభారతి గూడూరు:** గూడూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ శివారులో గల సిద్ధి వినాయక రైస్ మిల్ వద్ద పోలీసులు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. శనివారం రాత్రి ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అందిన సమాచారంతో తనిఖీలు చేపట్టారు. అక్కడ అశోక్ లేలాండ్ వాహనంలో (టీఎస్08యూజే7989) తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు, వీటి విలువ సుమారు రూ.75,000 ఉంటుందని అంచనా వేశారు. ఈ క్రమంలో చిర్రకుంట తండాకు చెందిన కొర్రా వెంకన్నను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పొనుగోడు గ్రామానికి చెందిన మేడి మల్లేశం ఈ బియ్యాన్ని తక్కువ ధరకు కొని, ఎక్కువ లాభానికి సిద్ధి వినాయక రైస్ మిల్ యజమానులు సామ వెంకట్ రెడ్డి, షేక్ అంకుష్‌లకు విక్రయించేందుకు తరలించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు జరుపుతున్నామని, పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినా, నిల్వ చేసినా లేదా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## పెంపుడు శునకానికి ప్రథమ వర్ధంతి వేడుకలు



**మునగాల): విశాల భారతి:** పెంపుడు శునకంపై తమకున్న ఆప్యాయతను చాటుకుంటూ మునగాల మండల కేంద్రంలో ఓ కుటుంబం వినూత్నంగా ప్రథమ వర్ధంతి వేడుకలను నిర్వహించింది. పూర్తి వివరాలలోకి వెళితే మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే సామేలుజయమ్మ లు తమ కుటుంబంలో సభ్యుడిగా భావించి 14 ఏళ్ల పాటు అల్లారుముద్దుగా పెంచుకున్న 'లక్కీ' అనే పెంపుడు శునకం గతేడాది మృతి చెందగా, దాని జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఆదివారం ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. లక్కీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులు, ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బంధుమిత్రులు, స్థానికుల సమక్షంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెంపుడు జంతువులపై ప్రేమ, అనుబంధానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. లక్కీ తమ కుటుంబంలో ఒక సభ్యుడిలా మెలిగేదని, దాని జ్ఞాపకాలు ఎప్పటికీ తమతోనే ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, స్థానికులు పాల్గొని లక్కీకి నివాళులర్పించారు.

## అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలి

***ఈ నెల 25న 'చలో కోదాడ' బహిరంగ సభను విజయవంతం చేయాలి**

***ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు పిలుపు**



**కోదాడ, విశాలభారతి:** ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన 'అంబేద్కర్ అభయహస్తం' హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ డిమాండ్ చేశారు. ఈ నెల 25న కోదాడ వర్తక సంఘం ప్రాంగణంలో నిర్వహించనున్న 'చలో కోదాడ' బహిరంగ సభ కరపత్రాలను, నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్‌నగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళిత కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, అసైన్డ్ భూములపై అమ్ముకునే హక్కు కల్పిస్తూ జీవో ఇవ్వాలన్నారు. భూమి లేని దళితులకు భూమి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యా సహాయం, ప్రతి మండలంలో గురుకులాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్గూరి హుస్సేన్, బాణాల అబ్రహం, కందుకూరి నాగేశ్వరరావు, బొల్లెపోగు స్వామి, నారకట్ల ప్రసాద్, పిడమర్తి బాబురావు, ఏర్పుల చిన్ని, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు భారీగా కాంగ్రెస్ శ్రేణుల తరలింపు




**వాజేడు ఆగస్టు 16 విశాల భారతి;** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటన సందర్భంగా వాజేడు మండలం కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ నేతృత్వంలో భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు 58 కార్లు, మూడు బస్సులు, మూడు మ్యాజికులు 1 డీసీఎం నిండా సుమారు 1000 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు ఈ కార్యక్రమాన్ని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెన్నం ఎల్లయ్య జిల్లా నాయకులు పోలూరి వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల సీతారామరాజు, మాజీ జెడ్పిటిసి పుష్పలత, నాగారం సర్పంచ్ బోధ బోయిన స్వరూప, గుమ్మడిదొడ్డి సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్, తల్లడి ఆదినారాయణ, యూత్ నాయకులు కాకర్లపూడి కళ్యాణ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి వైభవ్ కాలనీలో రూ.2.90 కోట్లతో పార్కు అభివృద్ధి



**సైబరాబాద్ విశాల భారతి;** సాయి వైభవ్ కాలనీలో రూ.2.90 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్కు అభివృద్ధి, సుందరీకరణ పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పార్కును ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిదిద్దడంతో పాటు పచ్చదనాన్ని పెంచుతామన్నారు. పార్కులో ఓపెన్ జిమ్, మొక్కలు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసి పిల్లలు, వృద్ధులకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రతి ఇంటిలో, పార్కు పరిసరాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, జాప్యం లేకుండా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గాంధీ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**మొయినాబాద్ ఆగస్టు 16(విశాలభారతి):** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలోని క్రిసెంట్ ఎనర్జీ సౌర శక్తి సంస్థను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు రీసెంట్ ఎనర్జీ యజమాన్యం కాజా మొహినిద్దీన్, మహమూద్ మోహినిద్దీన్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన సోలార్ ప్లాంట్లను అందజేయాలని అన్నారు. సోలార్ వినియోగం ద్వారా నివాస వాణిజ్య సంస్థలకు తక్కువ ఖర్చుతో కూడుకొని ఉంటుందని తెలిపారు. సోలార్ వినియోగిస్తే విద్యుత్ బిల్లులు తక్కువగా వస్తాయని సూచించారు. వ్యాపార సంస్థలకు సోలార్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వినియోగదారులకు సరసమైన ధరలు అందించాలని యజమానులకు సూచించారు. సోలార్ వినియోగం ద్వారా పర్యావరణ అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుత్బుద్దీన్ గూడా సర్పంచ్ మహమ్మద్ పాషా, మౌలానా అబ్దుల్ కలాం యూత్ అధ్యక్షుడు మహమ్మద్ హాజీ, ఉపాధ్యక్షుడు ముస్తఫా, మాజీ అధ్యక్షుడు కరీం భాయ్, మాజీ ఉపాధ్యక్షుడు రహమత్, నాయకులు రవీందర్, మహమ్మద్ జావిద్, అతిక్, యాసిన్, ఇబ్రాహీం, మేరజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం

**ఆలయ అభివృద్ధికి పాటు పడాలి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నైషదం సత్యనారాయణ మూర్తి**



**ముషీరాబాద్ విశాల భారతి:** బాగ్ లింగంపల్లి లోని శ్రీరామ్ నగర్ కమాన్ బస్తీలో ఉన్న శ్రీ మహంకాళి ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నైషదం సత్యనారాయణమూర్తి 51,116/ రూపాయలు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీకి నగదును అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అందరూ పాటుపడాలని సూచించారు. ఆలయ నిర్మాణ అభివృద్ధి పనులు పూర్తి అయ్యేంతవరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వచ్చే సంవత్సరం ఆషాడ మాస బోనాలు అమ్మవారి ఆలయంలో జరుపుకునేందుకు వీలుగా పనులు తొందరగా పూర్తి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తి ప్రెసిడెంట్ జి సురేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు మధు, రాకేష్, ప్రవీణ్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల వేడుకల్లో అమ్మవారిని దర్శించుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డి

**పలు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు**



**అబ్దుల్లాపూర్ మెట్, విశాల భారతి :** బోనాల పండుగ సందర్భంగా హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ప్రార్థించారు. బోనాల పండుగలో భాగంగా ముదిరాజ్ కాలనీ, బంజారా కాలనీ, కట్ట మైసమ్మ దేవాలయం, పెద్దమ్మ దేవాలయం, బృందావన్ కాలనీల్లోని అమ్మవారి ఆలయాలను కళ్లెం నవజీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయా ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, ఇట్టబోయిన నర్సింహా, అరుణ్ , నాగరాజ్ తో పాటు ఆయా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ట్రాన్స్ పోర్ట్ చార్జీలను ఉపసంహరించుకోవాలి



**మునగాల, విశాలభారతి:** ప్రభుత్వం రైతుల పైన యూరియా ట్రాన్స్ఫర్ చార్జీలను వసూళ్లు చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కలకోవాలో ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్ష చంద్ర చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కు అందించే యూరియా మీద ట్రాన్స్ఫర్ట్ చార్జీలు బస్తా ఒక కంటికి 30 రూపాయలు వసూలు చేయడం సరి అయినది కాదని అన్నారు. మూలిగే నక్క పైన తాటికాయ పడ్డట్టు ఇప్పటికే వేల రూపాయలు ఖర్చుపెట్టి నాట్లు పెట్టిన వర్షాలు కురవక బోరుబావుల కింద నాట్లు పెట్టి న పొలాలు పారక ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ యాప్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవడం తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారని. ఆన్లైన్ పద్ధతి రద్దుచేసి పాత పద్ధతిలోనే యూరియాను అందించాలని ఏ సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు ఆ సొసైటీ ద్వారా పాస్ బుక్ ఉన్న రైతులకు యూనియన్ పాత ధరల ప్రకారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో వైయస్ సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య కార్యదర్శి దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, రైస్ సంఘం నాయకులు మండవ వెంకటాద్రి, సుంకరి పిచ్చయ్య, బొల్ల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన రజక సంఘ నాయకులు

**విశాలభారతి, భైంసా :** హైదరాబాద్ మహానగరం లోని ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసినా తెలంగాణ బిసి రజక సంఘ నాయకులు ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని కోరడం జరిగినది, అదే విధంగా రజక భవన్, మరియు రజక జాతి సంక్షేమం గురించి పెద్ద పీట వేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి విషయం పై మంత్రి సానుకూలంగాస్పందించారు. ఇ కార్య క్రమం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషనర్ సభ్యురాలు చిట్యాల శ్వేత ఐలమ్మ మనుమరాలు గారి ఆధ్వర్యంలో కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిట్యాల ఐలమ్మ, ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిట్యాల సంపత్, నాయకులు సుంకేట పో శెట్టి, కిష్టయ్య, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్కి చెరువుకు జల కల



**రాజేంద్రనగర్, విశాల భారతి**

నార్సింగి మానవ ప్రయత్నానికి గంగమ్మ తల్లి ఆశీర్వాదం తోడవడంతో ముస్కి చెరువులోకి ఎట్టకేలకు మంచి నీరు ప్రవేశిస్తోంది. కొంతకాలం క్రితమే జరగాల్సిన ఈ మహత్కార్యం ఎన్నో అడ్డంకులను అధిగమించి నేడు సాకారం కావడంతో నార్సింగి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముస్కి చెరువులోకి నీరు చేరడం కేవలం చెరువుకు నీరు రావడమే కాదని, నార్సింగి ప్రజలకు, పరిసర ప్రాంతాల జీవచరాలకు, భవిష్యత్ తరాలకు ఇది ఒక ఆశాకిరణమని స్థానికులు పేర్కొంటున్నారు. చెరువులో నీటి నిల్వలు పెరగడం వల్ల భూగర్భ జలాలు అభివృద్ధి చెందడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు కూడా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ముస్కి చెరువుకు నిరంతర నీటి ప్రవాహం ఉండేలా ప్రజాప్రతినిధులు, అధికారులు శాశ్వత ప్రణాళిక రూపొందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. తాత్కాలిక చర్యలకు పరిమితం కాకుండా చెరువుకు శాశ్వత నీటి వనరును ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలని కోరుతున్నారు. చెరువులోకి నీరు చేరడంతో పరిసర ప్రాంతాల్లో పచ్చదనం పెరగడంతో పాటు పక్షులు, జలచరాలు, ఇతర జీవరాశులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు. ముస్కి చెరువు పునరుజ్జీవం నార్సింగి ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆశిస్తున్నారు. చెరువు పరిరక్షణకు ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలని, చెరువులోకి మురుగునీరు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చెరువు ఉంటేనే నీరు.. నీరు ఉంటేనే జీవం.. జీవం ఉంటేనే భవిష్యత్తు. ముస్కి చెరువు మనది.. మన భవిష్యత్ తరాలది.

# బద్లావ్ జరూరి హై.. మార్పు కావాలి



**నేటి నుంచి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సీపీఐ ప్రజా చైతన్య యాత్ర**

**అబ్దుల్లాపూర్‌మెట్, విశాల భారతి :**

బీజేపీ అరాచక పాలనతో విసిగిపోయిన దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సోమవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్ 2లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన గోడపత్రికను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోదీ అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో అధిక ధరల కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమై యువత ఉపాధి అవకాశాలు లేక ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రైతులకు పంటలకు తగిన మద్దతు ధర లభించక నష్టపోతున్నారని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రంగాలు సమస్యలతో సతమతమవుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. బద్లావ్ జరూరి హై.. మార్పు కావాలి అనే నినాదంతో సీపీఐ రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం చేవెళ్లలో ప్రారంభమయ్యే యాత్ర జిల్లాలోని వివిధ ప్రాంతాల మీదుగా కొనసాగి, ఈ నెల 21న రావి నారాయణ రెడ్డి కాలనీ భూ పోరాట కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, బీకేసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు చిర్ర శేఖర్, పేరాల గోపి, బిచ్చు నాయక్, ధూపం నిరంజన్, గణేష్, శోభన్ బాబు, అశోక్, ప్రవీణ్, వీరేష్, మధు, అఖిల్, సాకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ వేదిక జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



- **జిల్లా అధ్యక్షుడిగా ఆకుల సుభాష్**
- **బడుగు, బలహీన వర్గాల ఆశయ సాధనకు కృషి చేస్తాం**

**విశాల భారతి, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సామాజిక న్యాయ వేదిక నూతన జిల్లా కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు యోసబోయిన సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలోని తేజస్విని జూనియర్ కాలేజీలో కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సమస్యలు, హక్కుల సాధన, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించిన అనంతరం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఆకుల సుభాష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా గౌడ సామాజిక వర్గానికి చెందిన బండి సుదర్శన్ గౌడ్, యాదవ సామాజిక వర్గానికి చెందిన బత్తుల శ్రీధర్ యాదవ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మల్యాల రవి, గౌరవ అధ్యక్షుడిగా కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన దామెరుపుల మధుస్వామి ఎంపికయ్యారు. కార్యదర్శులుగా గాముస్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సరువు కుమారస్వామి, యాదవ సామాజిక వర్గానికి చెందిన కప్పల శ్రీనివాస్ యాదవ్, సహాయ కార్యదర్శులుగా లంబాడ సామాజిక వర్గానికి చెందిన బానోతు రాజు నాయక్, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ముత్తోజు వీణాచారి ఎన్నికయ్యారు. కోశాధికారిగా రజక సామాజిక వర్గానికి చెందిన పసునూటి శంకర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ మాట్లాడుతూ జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకొని సంఘటితంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సామాజిక రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ దేవా నాయక్, రాష్ట్ర నాయకుడు బూర రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంపటి భువన సుందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికంటి రవి కుమార్, సామాజిక గౌరవ సలహాదారులు రొంటాల లింగారెడ్డి, కుంట్ల ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ మోర రాజన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ కోసం 'టెన్షన్'.. 15 ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ దివ్యాంగ బాలిక కుటుంబం

**విశాల భారతి, తానూర్ :** పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతున్న కుమార్తెకు ప్రభుత్వ వికలాంగుల పెన్షన్ అందకపోవడంతో ఓ నిరుపేద తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి (బి) గ్రామానికి చెందిన సిడ్లోద్ సవిత్రబాయి కుమార్తె వైష్ణవి గత 15 ఏళ్లుగా పెన్షన్‌కు దూరంగా ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వైష్ణవికి ఆధార్ నమోదు చేయించేందుకు పలుమార్లు నిర్మల్‌లోని ఆధార్ కేంద్రాలను సంప్రదించినప్పటికీ వేలిముద్రలు, కళ్ల బయోమెట్రిక్ సరిగా నమోదు కావడం లేదని అధికారులు తెలిపినట్లు సవిత్రబాయి పేర్కొంది. సదరం సర్టిఫికెట్ కోసం ప్రయత్నిస్తే ముందుగా ఆధార్ తీసుకురావాలని సూచిస్తున్నారని వాపోయింది. ఒకవైపు ఆధార్ ప్రక్రియ పూర్తికాకపోవడం, మరోవైపు సదరం సర్టిఫికెట్ పొందలేకపోవడంతో అర్హత ఉన్నప్పటికీ తన కుమార్తెకు వికలాంగుల పెన్షన్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. కుమార్తెను ఎత్తుకుని ఎన్నిసార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని కన్నీటి పర్యంతమైంది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న భర్త మృతి చెందడంతో కుమార్తె సంరక్షణ బాధ్యత పూర్తిగా తనపైనే పడిందని సవిత్రబాయి తెలిపింది. వైష్ణవి వైద్యం, మందులు, నిత్య పోషణకు అవసరమైన ఖర్చులు భరించడం కష్టంగా మారిందని పేర్కొంది. ప్రభుత్వ ఆర్థిక సాయం అందక కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపింది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి వైష్ణవికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయించడంతో పాటు సదరం సర్టిఫికెట్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సవిత్రబాయి వేడుకుంది.

# శిల్పారామంలో అలరించిన భరతనాట్యం,కూచిపూడి



**సైబరాబాద్ విశాల భారతి;** మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చెన్నై నుంచి వచ్చిన భరతనాట్య కళాకారిణి రవళి మ్యాలవరపు భరతనాట్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. మాధవ పంచకం, నగుమోము, స్మరసుందరాంగుని, బృందావని తిల్లాన అంశాలను ప్రదర్శించారు. ఆర్ఆర్ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు ఉమాదేవి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చింది. మూషిక వాహన, వందేవని భావన, భో శంభో, సిరుతానవ్వులవాడు, బాలకనకయ్య, రామాయణ శబ్దం, జనుత శబ్దం, బ్రహ్మాంజలి తదితర అంశాలను హరిణి, పల్లవి, వేదశ్రీ, స్ఫూర్తి, హర్షిత, అదితి, లాలోయిత, ప్రసూనా, కిరణ్మయి, దీప్తిక, గాయత్రీ, సింధు ప్రదర్శించి అలరించారు. అనంతరం నాట్య గురువులు డాక్టర్ ప్రసన్న రాణి, డాక్టర్ శేషుబాబు, కృష్ణప్రియ, రజిని మల్లాది కళాకారులను అభినందించారు.

# ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన ఫొటోకు అవార్డు

**ఫోటోజర్నలిజంలో ప్రతిభకు నమస్తే తెలంగాణ శ్రవణ్ కుమార్‌కు రాష్ట్ర స్థాయి పురస్కారం**



**కూకట్‌పల్లివిశాల భారతి;** ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా తీసిన ఫొటోకు కూకట్‌పల్లి నమస్తే తెలంగాణ ఫొటోజర్నలిస్ట్ గడ్డం శ్రవణ్ కుమార్ రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. తెలంగాణ స్టేట్ ఫోటోజర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూస్ ఫొటో కాంపిటీషన్-2026లో ఆయనకు ఈ పురస్కారం లభించింది.ప్రజల సమస్యలను కెమెరా కంటితో సమాజం ముందుకు తీసుకురావడంలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఫొటోల రూపంలో వెలుగులోకి తీసుకురావడం, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. జర్నలిజం ద్వారా ప్రజాసేవ చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.తన కృషిని గుర్తించి అవార్డుతో సత్కరించిన తెలంగాణ స్టేట్ ఫోటోజర్నలిస్ట్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై కూడా ప్రజా సమస్యలను కెమెరా కంటితో సమాజం దృష్టికి తీసుకువస్తూ, ప్రజలకు ఉపయోగపడే కథనాలకు మరింత ప్రాధాన్యం ఇస్తానని శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం



**పాల్వంచ విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు G.O.Ms.No.3, 4 ప్రకారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీ పి. రాజారావు తెలిపారు.ఆగస్టు 17, 2026సోమవారం నుంచి ప్రతి మండలంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. పాల్వంచ మండల ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులు, వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటిని పరిశీలించి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సకాలంలో హాజరై, తమ శాఖకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో శ్రీ పి. రాజారావు సర్క్యులర్ ద్వారా సూచించారు. ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ప్రజలు తమ సమస్యలు, వినతులను ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# చోరీకి గురైన 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

- **మొయినాబాద్ పోలీసుల ప్రత్యేక దర్యాప్తులో వాహనాల రికవరీ**
- **మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్ కేసులతో సంబంధం**



**మొయినాబాద్, ఆగస్టు 16(విశాలభారతి):** వాహన చోరీ కేసులపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టిన మొయినాబాద్ పోలీసులు 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహ్మద్ షహబాజ్ (19)తో పాటు ఇద్దరు బాల నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం అజీజ్‌నగర్ పాత రహదారిపై అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా వాహన చోరీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. వారి సమాచారం మేరకు హైదరాబాద్‌లోని కాలాపత్తర్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి మరో ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాల రిసీవర్‌గా ఉన్న మహ్మద్ ఇంతియాజ్ (26) వద్ద నుంచి మరో పల్సర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న వాహనాల్లో మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఐదు, చేవెళ్లకు చెందిన రెండు, షాబాద్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఒక వాహనం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హోండా డియోకు సంబంధించిన ఇంజిన్, రెండు చక్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు మొయినాబాద్ పోలీసులు తెలిపారు. వాహన చోరీల్లో మరెవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

విశాల భారతి

# 444 సర్వేతో అక్రమాల బండారం బయటపడేనా..?

- 31, 32 డివిజన్లలో ప్రభుత్వ భూములపై రియల్ దందా
- అక్రమ వెంచర్లు.. అనుమతులు లేని నిర్మాణాలు
- వాగు ఆక్రమణలపై ఆరోపణలు
- సర్వే పూర్తయితే భూముల అసలు లెక్క తేలేనా..? అక్రమార్కులపై కొరడా ఝుళిపించేనా..?

**పాల్వంచ విశాల భారతి:-**



ఆగస్ట్ 16 పాల్వంచ పట్టణంలోని 31, 32వ డివిజన్ల పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణపై మరోసారి చర్చ మొదలైంది.నవభారత్ మంచికంటి నగర్,పాలకొయ తండా, శేఖరం బంజర ప్రాంతాల్లోని 444 సర్వే నంబర్ పరిధిలో కొనసాగుతున్న భూసర్వేకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ రెండు డివిజన్లలో గణనీయమైన భూభాగం 444 సర్వే నంబర్ పరిధిలోనే ఉన్న నేపథ్యంలో సర్వే పూర్తయితే భూముల వాస్తవ స్వరూపం వెలుగులోకి వస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు.గత కొంతకాలంగా ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను వెంచర్లుగా మార్చి ప్లాట్ల విక్రయాలు సాగిస్తున్నారనే ఆరోపణలు, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ చేపట్టిన సర్వే అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కీలకంగా మారుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**మూడు రోజుల్లో సర్వే పూర్తయ్యేనా..?**

444 సర్వే నంబర్‌లో కొనసాగుతున్న సర్వే మరికొద్ది రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉందన్న సమాచారం నేపథ్యంలో స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వ భూమి ఎంత? ప్రైవేటు భూమి ఎంత? అసైన్మెంట్ భూమి ఎంత? ఇప్పటికే ఎంత మేర భూమి అన్యాక్రాంతమైంది? అనే అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అయితే సర్వే పూర్తయిన తర్వాతే అసలు చర్యలు ప్రారంభం కావాల్సి ఉంది. కేవలం హద్దులు గుర్తించి వదిలేయకుండా, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా సాగుతున్న కార్యకలాపాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

**అక్రమ వెంచర్లపై కొరడా ఎప్పుడు..?**

ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపైనా సంబంధిత శాఖలు సమగ్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూమిని ప్రైవేటు ఆస్తిగా చూపించి విక్యాలు సాగితే అది కేవలం ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించడం మాత్రమే కాకుండా, తమ జీవితకాల పొదుపులను పెట్టుబడిగా పెట్టి ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్య ప్రజలను కూడా ప్రమాదంలోకి నెట్టడమేనని స్థానికులు పేర్కొంటున్నారు.

**అమాయక కొనుగోలుదారుల పరిస్థితి ఏంటి..?**

అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లలో ఇప్పటికే పలువురు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు సమాచారం. భూమి ప్రభుత్వ లేదా అసైన్మెంట్ భూమిగా తేలితే తమ పరిస్థితి ఏమిటన్న ఆందోళన కొనుగోలుదారుల్లో నెలకొంది.అక్రమంగా భూములు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, వారి మాటలు నమ్మి డబ్బులు చెల్లించిన అమాయక కొనుగోలుదారుల ప్రయోజనాలను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**వాగు ఆక్రమణపై కూడా ఆరోపణలు..**

ఇదిలా ఉండగా ఇదే ప్రాంతంలో వాగు పరిధిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వాగు ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, దాని పరిసరాల్లో రిసార్టుల కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై కూడా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.ప్రభుత్వ భూములు, వాగులు, ఇతర ప్రభుత్వ ఆస్తులపై ఆక్రమణలు జరిగితే సంబంధిత శాఖలు సంయుక్తంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

**రాజకీయ ఒత్తిళ్లపై చర్చ..**

ప్రభుత్వ భూముల వ్యవహారంలో కొందరు రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే కొన్నిచోట్ల అక్రమ కార్యకలాపాలపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.అయితే 444 సర్వే పూర్తయిన అనంతరం రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులను బహిర్గతం చేసి, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**గతంలో ఫెన్సింగ్ చేసిన భూముల సంగతేంటి..?**

గతంలో పాల్వంచ తహసీల్దార్‌గా పనిచేసిన సతీష్ కుమార్ శర్మ ప్రభుత్వ భూములను గుర్తించి పలుచోట్ల ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో ఆ ఫెన్సింగ్‌లు, బోర్డుల ఆనవాళ్లు కూడా కనిపించకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అప్పట్లో రక్షణ చర్యలు చేపట్టిన ప్రభుత్వ భూములు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాయి? వాటిలో ఆక్రమణలు జరిగాయా? వెంచర్లు ఏర్పడ్డాయా? అనే అంశాలను కూడా ప్రస్తుత సర్వేలో అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

**తహసీల్దార్ దారా ప్రసాద్ ఏమంటున్నారంటే..**

444 సర్వే కొనసాగుతోందని పాల్వంచ తహసీల్దార్ దారా ప్రసాద్ తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత సంబంధిత వివరాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.సర్వే అనంతరం ప్రభుత్వ భూమి ఎంత, ప్రైవేటు భూమి ఎంత, అసైన్మెంట్ భూమి ఎంత, అన్యాక్రాంతమైన భూమి ఎంత అనే వివరాలు పూర్తిగా తేలుతాయని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఎవరైనా అక్రమంగా ఉన్నట్లు గుర్తిస్తే వారికి నోటీసులు జారీ చేసి చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఈసారైనా ప్రభుత్వ భూములకు రక్షణ లభించేనా..?**

444 సర్వే కేవలం భూముల హద్దులను గుర్తించే ప్రక్రియగా కాకుండా ప్రభుత్వ భూముల పరిరక్షణకు కీలకమైన చర్యగా మారాలని స్థానికులు కోరుతున్నారు. సర్వేలో ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు అన్యాక్రాంతమైనట్లు తేలితే వాటిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**సర్వే పూర్తయిన తర్వాత నివేదికను బహిర్గతం చేస్తారా..? అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుంటారా..? అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటారా..? అక్రమార్కుల రాజకీయ పలుకుబడికి చెక్ పెడతారా..?**

అన్నది ఇప్పుడు పాల్వంచ ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.444 సర్వే పూర్తయితే భూముల లెక్క మాత్రమే తేలుతుందా..? లేక ఇన్నాళ్లుగా ప్రభుత్వ భూముల చుట్టూ సాగుతున్న అక్రమ దందాకు కూడా తెరపడుతుందా..? అన్నది వేచి చూడాల్సిందే.

## విలీనం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం

**బహుజన వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్**



**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆర్టీసీ కార్మికుల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని బహుజన వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం లేబర్ కమిషనర్ వ్యవహరిస్తున్న తీరుతో కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేంతవరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం యూనియన్ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఒకవైపు ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులు, ఔట్ సోర్సింగ్ కండక్టర్లు, ఔట్ సోర్సింగ్ డ్రైవర్ల నియామకాలు కొనసాగుతున్నాయని ఇది తీవ్ర ఆందోళనకరమైన విషయమన్నారు. ప్రతి నెల ఉద్యోగ విరమణ చేస్తున్న కార్మికులకు రావాల్సిన బకాయిలు సకాలంలో అందకపోవడం, ఉద్యోగంలో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడం ఆందోళనకరమైన పరిస్థితికి దారితీస్తోందని తెలిపారు. ఆర్టీసీ విలీనం తేదీని ప్రభుత్వం ప్రకటించి అనంతరం యూనియన్ ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని ఆర్టీసీ కార్మికుల ఆకాంక్షను ప్రభుత్వం, యాజమాన్యం లేబర్ కమిషనర్ గౌరవించాలని కోరారు.

## పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన....మేకల సారంగపాణి



**సికింద్రాబాద్, విశాల భారతి :** సీతాఫల్మండి డివిజన్లో పోచమ్మ ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం జరిగిన బోనాల జాతరలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలను చల్లంగా చూడాలని కోరడం జరిగింది. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగ పాణి, సీనియర్ నాయకులు సామ్రాట్ మల్లికార్జున్, క్రాంతి గిరి, చందర్, ముఠా గణేష్, సాయ దత్తు, శ్రీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో అమ్మవార్లను దర్శించుకున్న జక్కిడి ప్రభాకర్ రెడ్డి

**- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**- భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి**



**అబ్దుల్లాపూర్ మెట్, విశాలభారతి :** బోనాల పండుగను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్‌నగర్, హయత్‌నగర్, బృందావన్ కాలనీ, వీరన్నగుట్ట కాలనీలలోని అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మన్సురాబాద్ డివిజన్ అధ్యక్షుడు స్వామిగౌడ్, లెక్చరర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు కళ్లెం నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర మహేందర్, ఎల్బీనగర్ ఎస్సీ సెల్ చైర్మన్ ఇరిగి రమేశ్ , నగేష్, చుక్క వెంకటేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో తూనికలు, కొలతల శాఖ ఆకస్మిక తనిఖీలు



**చాటింపు పాల్వంచ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో తూనికలు, కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని చికెన్ సెంటర్లు, చేపల విక్రయ కేంద్రాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో వినియోగిస్తున్న తూనికల కాటాలను పరిశీలించగా, కొన్ని కాటాలు తక్కువగా చూపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో వినియోగదారులను మోసం చేస్తున్నట్లు నిర్ధారణ అయిన వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తూనికలు, కొలతలు వినియోగించిన వ్యాపారులపై జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. వినియోగదారులకు సరైన తూకం అందేలా నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వినియోగదారులను మోసం చేసే విధంగా తూనికలు, కొలతల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## కరెంట్ షాక్‌తో కార్పొరేషన్ కార్మికుడికి బ్రెయిన్ డెడ్

**పాల్వంచ విశాల భారతి:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో వీధిలైట్ల ఏర్పాటు పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన కార్పొరేషన్ కార్మికుడు భూక్యా జయరాం చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయినట్లు కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు. కొత్తగూడెంలో వీధిలైట్ల పనులు నిర్వహిస్తున్న సమయంలో జయరాం విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు వెల్లడించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆరోపణ**

జయరాం కుటుంబ సభ్యులు, బంధువులు కార్పొరేషన్ అధికారుల తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్‌లో జయరాంకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించకపోవడం, ప్రమాదం అనంతరం మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించడంతోనే పరిస్థితి విషమించిందని వారు ఆరోపిస్తున్నారు. తమ కుటుంబ సభ్యుడి పరిస్థితిపై సమాచారం కోసం గత రెండు రోజులుగా కార్పొరేషన్ సిబ్బందికి ఫోన్లు చేస్తున్నప్పటికీ ఫోన్లు ఎత్తడం లేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. దీంతో జయరాం కుటుంబం తీవ్ర ఆవేదనలో ఉందని బంధువులు తెలిపారు. జయరాం కుటుంబానికి ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు తక్షణమే అండగా నిలిచి, కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## అంబానగర్ పోచమ్మ,మైసమ్మ ఆలయం వద్ద ప్రసాదం వితరణ



**సికింద్రాబాద్,విశాల భారతి :** అంబా నగర్ పోచమ్మ,మైసమ్మ ఆలయం వద్ద ఒడిబియ్యం అన్నప్రసాద్ వితరణ,ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.అంబానగర్ అధ్యక్షులు కొండ కిషోర్ గౌడ్ ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మంద జగన్, అజయ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వల్లపు నరసింహ, కృష్ణారెడ్డి, రాంపంతిని రమేష్, జనరల్ సెక్రెటరీ వినోద్ కుమార్, సముద్రాల రాజు, వైస్ ప్రెసిడెంట్ మంద మురళి, నర్సింగరావు, జాయింట్ సెక్రెటరీ రచ్చ శంకరయ్య, గబ్బెట రాజు, ఆర్గనైజర్ వల్లపు మురళి, ఉదయ్ గౌడ్, గబ్బెట వెంకటేష్, ట్రెజరర్ రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

**నిర్మాణ స్థలంలో ప్రమాదం.. రాడ్‌కు విద్యుత్ ప్రసరణతో విషాదం**



**సైబరాబాద్ విశాల భారతి;** నిర్మాణ పనులు చేస్తున్న ఓ కార్మికుడు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన ఘటన గౌలిదొడ్డి పరిధిలోని కేశవరం నగర్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కేశవరం నగర్‌లో పి. శ్రీనివాస్‌కు చెందిన నిర్మాణ స్థలంలో సెంటరింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా సెంటరింగ్ కార్మికుడు పంపటి సంగయ్య (59) శనివారం సాయంత్రం రాడ్ బెండింగ్ పనులు చేస్తున్నాడు.ఈ క్రమంలో సంగయ్య బెండింగ్ చేస్తున్న ఇనుప రాడ్ ప్రమాదవశాత్తు సమీపంలోని విద్యుత్ వైర్‌పై పడింది. దీంతో విద్యుత్ ప్రవాహం ఇనుప రాడ్‌లోకి చేరింది. రాడ్ ద్వారా సంగయ్యకు ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. సాయంత్రం సుమారు 4.50 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.ప్రమాదం విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి కుమారుడు పంపటి వెంకటేష్ (37) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిర్మాణ స్థలానికి బాధ్యులైన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిర్మాణ పనుల సమయంలో విద్యుత్ వైర్లకు సంబంధించి తీసుకున్న భద్రతా చర్యలు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

## కళా రత్న సినిమా అవార్డ్స్ 2026

**అవార్డు అందుకున్న లోకిని రాజు**




**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వందే భారత్ సేవ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సినిమా ప్రదర్శన జాతీయ సమైక్యతా అవార్డ్స్-2026 కార్యక్రమం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సినిమా, కళా, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు కళా రత్న సినిమాలు అవార్డ్స్-2026 అందజేశారు. అందులో భాగంగా తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు విశిష్ట సేవలను గుర్తించిన గౌరవ అతిథులు ఫిలిం డైరెక్టర్ రేలంగి, సుద్దాల అశోక తేజ,రామరాజు, ఎం రమేష్ చేతుల మీద మహోన్నత సత్కారంతో ఘనంగా సన్మానించి అవార్డును అందుకున్నారు. అనంతరం లోకిని రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి గిరిజనుల భాష, సంస్కృతి సాంప్రదాయాలు కోసం వారి హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం అనేక కార్యక్రమాలు చేస్తూ ఆదివాసి సమాజాన్ని చైతన్యపరిచే విధంగా ఎన్నో పోరాటాలు చేశానని తెలిపారు. చేసిన సేవలను గుర్తించి నాకు అవార్డుతో సత్కరించడం తనలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం, సమైక్యత, ఆదివాసీ ఎరుకల ప్రజల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్కరించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, సినీ ప్రముఖులు, సాంస్కృతిక రంగ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ఆదివాసీ ఎరుకల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ నిషేధిత ఆస్తులపై అదనపు కలెక్టర్ సమీక్ష

**రాజేంద్రనగర్, విశాల భారతి :** గండిపేట మండలంలోని 22ఏ నిషేధిత ఆస్తుల జాబితా పరిశీలనలో భాగంగా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి ఆదివారం గండిపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి జాబితాను సమగ్రంగా పరిశీలించారు. మండలంలోని గ్రామాల వారీగా ఉన్న 22ఏ నిషేధిత ఆస్తుల వివరాలను పరిశీలిస్తూ, సంబంధిత రికార్డులు, దస్తావేజులు, ఇతర ఆధారాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జాబితాలోని ప్రతి ఆస్తి వివరాలను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో చేర్చాల్సిన లేదా కొనసాగించాల్సిన ఆస్తుల విషయంలో కేవలం రికార్డులకే పరిమితం కాకుండా అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించాలని సూచించారు. భూముల వాస్తవ పరిస్థితి, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ దస్తావేజులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తుది జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా నిషేధిత ఆస్తుల జాబితాను రూపొందించి, ప్రతి ఆస్తికి సంబంధించిన పత్రాలను సక్రమంగా పరిశీలించి పూర్తి వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములు, 22ఏ పరిధిలోకి వచ్చే ఇతర ఆస్తుల విషయంలో నిబంధనల ప్రకారం ప్రత్యేక శ్రద్ధతో పరిశీలన జరపాలని స్పష్టం చేశారు. జాబితా తయారీలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన ఆస్తులు అనవసరంగా నిషేధిత జాబితాలో చేరకుండా, నిబంధనల ప్రకారం 22ఏ పరిధిలోకి వచ్చే ఆస్తులు జాబితాలో ఉండేలా పకడ్బందీగా పరిశీలన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## దుగ్యాల సేవలు చిరస్మరణీయం



**తొర్రూరు, విశాలభారతి:**

మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు.దుగ్యాల శ్రీనివాసరావు 62వ జయంతి సందర్భంగా దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, కీర్తిశేషులు దుగ్యాల శ్రీనివాసరావు 62వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం విశ్రాంతి భవన్‌లో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వెల్తూరి మల్లేశం, మిట్టకోల లక్ష్మణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుగ్యాల ప్రజలకు విశేష సేవలందించడంతో పాటు ప్రతి వ్యక్తిని గుర్తుపట్టి ఆప్యాయంగా పలకరించే వారని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కార్యకర్తల కుటుంబాలతో కూడా ఆత్మీయ బంధాన్ని కొనసాగించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ఆయన జీవితం సేవా స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.దుగ్యాల శ్రీనివాసరావు పాత చెన్నూరు నియోజకవర్గంలో కేవలం 15 రోజుల్లోనే ప్రజల మన్ననలు పొంది ఎమ్మెల్యేగా విజయం సాధించారని తెలిపారు. 2006 నుంచి 2009 వరకు నెల్లికుదురు, నర్సింహులపేట, తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని గుర్తుచేశారు. రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. “విద్యతోనే దేశ భవిష్యత్తు నిర్మించబడుతుంది” అనే ఆలోచనతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాఠశాల ఉండాలని విద్యార్థులు చెట్ల కింద చదువుకునే పరిస్థితి ఉండకూడదనే లక్ష్యంతో అదనపు తరగతి గదులను మంజూరు చేయించి విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు.తొర్రూరు పట్టణంలో ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కూడా ఆయన కృషి చేశారని గుర్తుచేశారు. పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా గుట్టపైకి సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. అంగన్వాడీ భవనాల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. నెల్లికుదురు-బొడ్లాడ-బ్రాహ్మణ కొత్తపల్లి మధ్య ఆకేరు వాగుపై వంతెన నిర్మాణానికి కృషి చేసి, ఆయా ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచారని తెలిపారు.దుగ్యాల శ్రీనివాసరావు ఆశయాలను కొనసాగించి ఆయన జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వెల్తూరి మల్లేశం, మిట్టకోల లక్ష్మణ్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం.డి.అమీర్, సోమ హరిప్రసాద్,కృష్ణ,రవి, మంద యాకమల్లు, అశోక్ రెడ్డి, వినోద్ రెడ్డి, అంజన్న, దుగ్యాల అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ విద్యార్థి మిథున్ రాజ్‌కు అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం

**పాల్వంచ విశాల భారతి :-**



హైదరాబాద్‌లో ఆగస్టు 1, 2026న నిర్వహించిన తైక్వాండో, కరాటే, కుంగ్‌ఫూ అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్వంచకు చెందిన విద్యార్థి ఎం. మిథున్ రాజ్ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించాడు. ఈ పోటీల్లో మిథున్ రాజ్ రెండు ప్రథమ పతకాలను గెలుచుకోవడం విశేషం. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని రాహుల్ గాంధీ నగర్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మిథున్ రాజ్‌ను అభినందించారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని, క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను అలవర్చుతాయని ఆయన అన్నారు. నాలుగో డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి కూడా మిథున్ రాజ్‌ను అభినందించి, అంతర్జాతీయ స్థాయిలో పాల్వంచకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. పాల్వంచ మేరీ తైక్వాండో అసోసియేషన్ కోచ్‌లు జె. మరియమ్మ, జె. రాములు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఎం. మిథున్ రాజ్, బి. అక్షయ్, డి. రామ్‌వికాస్, డి. లక్ష్మి ప్రణతి, ఎ. ధనుష్ రెడ్డి ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని ప్రథమ స్థానాలు సాధించారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ముఖ్య అతిథి నటుడు సుమన్ తాలర్, ముఖ్య నిర్వాహకుడు కన్నె గౌడ్ అందించిన ప్రోత్సాహం, మార్గదర్శనం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని నిర్వాహకులు తెలిపారు. పాల్వంచకు చెందిన యువ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ ప్రాంతానికి పేరు తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రతి ఇంట్లో ఓ కావేరి!

'తండ్రీకూతుళ్ల తాలూకు బంధం, భావోద్వేగాలు ప్రపంచంలో ఎక్కడైనా ఒకేలా ఉంటాయి. అదే తరహాలో 'ఇరుముడి' సినిమా కూడా యూనివర్సల్‌గా ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అవుతుంది' అని చెప్పింది చిత్ర కథానాయిక ప్రియా భవానీ శంకర్. ఆమె రవితేజతో కలిసి నటించిన ఫ్యామిలీ యాక్షన్ డ్రామా 'ఇరుముడి' ఈ నెల 21న విడుదలకానుంది. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. శనివారం కథానాయిక ప్రియా భవానీ శంకర్ విలేకరులతో సినిమా సంగతుల్ని పంచుకుంది.ఈ సినిమాలో తాను కావేరి అనే గృహిణి పాత్రలో కనిపిస్తానని, ఆమెకు కూతురే ప్రపంచమని చెప్పింది. 'కూతుళ్లను అమితంగా ప్రేమించే కావేరిలాంటి పాత్రల్ని ప్రతి ఇంట్లో చూస్తుంటాం. ఈ పాత్ర చేయడం నిజంగా నాకో సవాలు. ముఖ్యంగా పల్లెటూరి యాసలో మాట్లాడటం కష్టంగా అనిపించింది. ఈ కథలో గొప్ప సందేశం కూడా ఉంటుంది. పిల్లలకు ఏం జరిగినా ఆ విషయాలను తల్లిదండ్రులతో షేర్ చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలనే అంశం ప్రతీ ఒక్కరిని ఆలోచింపజేస్తుంది' అని చెప్పింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.